RNI No. APTEL/2009/28868

# సిటిజన్ టైమ్స్

తెలుగు దినపత్రిక

ప్రజా సమస్యలపై పోరాటమే మా లక్ష్యం

CITIZEN TIMES TELUGU DAILY

VOLUME: 17 | ISSUE: 268 | EDITOR: KANCHERLA SANDEEP KUMAR | VISAKHAPATNAM 23-4-2026 | Pages: 8 | Rs: 2/-

సంపుటి : 17 | సంచిక : 268 | ఎడిటర్ : కంచర్ల సందీప్ కుమార్ | విశాఖపట్నం 23-4-2026 | పేజీలు : 8 | రూ: 2/-



## 'పాడా' సమావేశంలో ప్రొటోకాల్ రగడ..

# సీఎం చంద్రబాబు ఆగ్రహం

పిఠాపురం వివాదంపై సీఎం చంద్రబాబు సీరియస్.. వర్మ తీరుపై అసంతృప్తి!

పిఠాపురంలో టీడీపీ, జనసేన నేతల మధ్య ప్రొటోకాల్ వివాదం

టీడీపీ నేత వర్మ తీరుపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి

టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లాకు ఫోన్ చేసి కీలక ఆదేశాలు

వివాదానికి ఫుల్‌స్టాప్ పెట్టేందుకు రంగంలోకి దిగిన అధిష్ఠానం

**పిఠాపురం, సిటిజన్ టైమ్స్**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో కూటమి నేతల మధ్య ఘర్షణ చోటుచేసుకున్న విషయం తెలిసిందే. అక్కడ నిర్వహించిన 'పాడా' సమావేశంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై సీఎం చంద్రబాబు ఫొటో లేక పోవడంతో తెదేపా నేతలు, కార్యకర్తలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ ప్రొటో



కాల్ వివాదం సీఎం చంద్రబాబు దృష్టికి రావడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌తో మాట్లాడారు. ఈ ఘటనలో పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే వర్మ తీరును సీఎం తప్పు పట్టారు. ప్రొటోకాల్, ఫ్లెక్సీలపై ఫొటోల పేరుతో ఘర్షణపడటం సరి కాదన్నారు. ఏదైనా పొరపాటు జరిగితే పార్టీ పెద్దలకు, ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలని సూచించారు. బహిరంగంగా గొడవపడటం వల్ల తరువాయి 2లో..




**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

పహల్గాంలో ఉగ్రదాడి జరిగి నేటికి ఏడాది. కానీ ఆ మారణహోమం మిగిల్చిన విషాదం ఆ 26 కుటుంబాలను ఇంకా వెంటాడుతూనే ఉంది. అయితే ఆ ఉగ్ర ఘటనకు సంబంధించి మరో కోణం వెలుగులోకి వచ్చింది. ఇందులో ఇద్దరు స్థానికుల పాత్ర ఉన్నట్లు తేలింది. దాడికి పాల్పడిన ముగ్గురు పాకిస్థానీ ఉగ్రవాదులకు వారు ఆశ్రయం కల్పించారని, చెప్పే అవకాశం ఉన్నా.. పోలీసులకు సమాచారం ఇవ్వకుండా వారి గురించి రహస్యంగా ఉంచారని వెల్లడైంది. ఇందుకోసం వారు రూ.3 వేలు తీసుకున్నట్లు ఎన్ఐఏ విచారణలో తేలింది. గత ఏడాది ఏప్రిల్ 21 రాత్రి 10.30 గంటల సమయంలో స్థానికులు పర్వేజ్ అహ్మద్, బషీర్ అహ్మద్ వద్ద ముగ్గురు ఉగ్రవాదులు ఆశ్రయం పొందారు. ఆ సమయంలో వారి వద్ద ఆయుధాలు కనిపించాయి. ఉర్దూ, పంజాబీ కలగలిసిన భాష మాట్లాడారు. లష్కరే తయ్యిబా అగ్ర కమాండర్, ప్రధాన నిందితుడు సాజిద్ జట్ట్ అలియాస్ అలీభాయ్ గురించి మాట్లాడుకున్నారు. తమ ప్రాంతంలో దాడి జరగడం ఖాయమని వారి మాటల్ని బట్టి అర్థమైనా కానీ, వారు పోలీసులను అప్రమత్తం చేయకుండా మౌనంగా ఉండిపోయారని దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఐదు గంటల పాటు వారి వద్ద ఆశ్రయం పొందిన ఆ ముగ్గురు ఉగ్రవాదులు.. అక్కడే తినేసి వెళ్లిపోయారు. అందుకోసం రూ.3 వేలు ఇచ్చారు. తర్వాత తరువాయి 2లో..

## మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు కన్నుమూత



**హైదరాబాద్, సిటిజన్ టైమ్స్**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర రావు(90) కన్నుమూశారు. గత నెల రోజులుగా హైదరాబాద్‌లోని కాంటినెంటల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ఇవాళ తుది శ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల పలువురు నేతలు సంతాపం ప్రకటించారు. గురువారం ఆయన అంత్యక్రియలు పంజాగుట్ట శ్మశానవాటికలో నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. 1978లో కాంగ్రెస్ నుంచి ఆయన ఎమ్మెల్యేగా తరువాయి 2లో..

# ఉత్తరాంధ్రకు మరో భారీ ప్రాజెక్ట్

రాంబిల్లిలో రెన్యువబుల్ విప్లవం -రూ.5,400 కోట్ల పెట్టుబడులతో రెన్యూ ఎనర్జీ గ్లోబల్

2,100 మందికి ఉపాధి కల్పించేలా ఎనర్జీ ప్లాంట్

రేపు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**అనకాపల్లి, సిటిజన్ టైమ్స్**

పారిశ్రామిక రంగంలో అనకాపల్లి జిల్లా పేరు మరోసారి మార్మోగనుంది. ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనతో జాతీయ, అంతర్జాతీయస్థాయిలో పారిశ్రామిక వర్గాల్లో అనకాపల్లి జిల్లాపై జరిగిన చర్చ, ఇప్పుడు మరోసారి ప్రస్తావనకు రానుంది. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు రెన్యూవబుల్ ఎనర్జీ ఉత్పత్తిపై ఫోకస్ పెడుతున్న క్రమంలో ఏపీలోని కూటమి ప్రభుత్వం ఆ రంగానికి హై ప్రయార్టీ ఇస్తోంది. దీంట్లో భాగంగా రాష్ట్రంలో క్లీన్ ఎనర్జీ ఉత్పత్తి సంస్థలకు పెద్ద పీట వేస్తోంది. ఈ క్రమంలో రెన్యూవబుల్ రంగంలో భారీ పెట్టుబడులతో ఎనర్జీ ప్లాంట్ స్థాపించేందుకు ప్రముఖ రెన్యూ ఎనర్జ్ గ్లోబల్ సంస్థ ముందుకొచ్చింది. క్లీన్ ఎనర్జీ రంగంలోని ప్రధాన సంస్థల్లో ఒకటిగా ఉన్న రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ ఇప్పటికే దేశంలో 19.2 గిగావాట్ల సామర్థ్యంతో వివిధ ప్రాంతాల్లో క్లీన్ ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేసి ప్రముఖ స్థానంలో ఉంది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ 6 గిగా వాట్లకు పైగా ఉత్పత్తి సామర్థ్యంతో క్లీన్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. దీంట్లో భాగంగా ఆ ప్లాంట్‌కు భూమి పూజ గురువారం జరగనుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు భూమి పూజ చేయనున్నారు. మొత్తంగా రూ.5,400 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు చేయబోయే సంస్థకు భూమి పూజ చేపట్టడంతో అనకాపల్లి జిల్లా అభివృద్ధికి కీలక అడుగులు పడనున్నాయి. డీకార్బనైజేషన్ రంగంలో ముందంజలో ఉన్న ఈ సంస్థ సుమారు రూ.4,200 కోట్ల పెట్టుబడితో 6 గిగావాట్ల సామర్థ్యం గల సోలార్ ఇంగాట్-వేఫర్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయబోతోంది. దీంతో పాటు మరో రూ.1,200 కోట్ల తరువాయి 2లో..

## శ్రీసిటీలో మరో లక్షన్నర మందికి ఉపాధి అవకాశాలు మంత్రి గొట్టిపాటి



**తిరుపతి, సిటిజన్ టైమ్స్**

ఆంధ్ర ప్రదేశ్ లో పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట వేస్తూ, పరిశ్రమలకు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి. రవికుమార్ స్పష్టం చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి ప్రారంభించారు. అనంతరం శ్రీసిటీలోని పారిశ్రామికవేత్తలతో ప్రత్యేకంగా సమావేశమై (ఇష్టాగోష్టి) పలు కీలక విషయాలను మంత్రి గొట్టిపాటి పంచుకున్నారు.

**విద్యుత్ ఛార్జీలు తగ్గించాకే ఎన్నికలకు..**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో తరువాయి 2లో..

## పోలవరంపై సందేహాలకు తెర..

# పూర్తి ఎత్తుతోనే నిర్మాణం

*పోలవరం ప్రాజెక్టు ఎత్తుపై నెలకొన్న సందేహాలకు తెర*

*గరిష్ఠ ఎత్తు 45.72 మీటర్లుగా పీపీఏ అధికారిక ప్రకటన*

*కేంద్ర జలశక్తి కార్యదర్శి పర్యటన తర్వాత మారిన చిత్రం*

*వచ్చే ఏడాది జూన్ నాటికి తొలి దశ పనులు పూర్తికి లక్ష్యం*

**పోలవరం, సిటిజన్ టైమ్స్**



బహుళార్థ సాధక పోలవరం ప్రాజెక్టు ఎత్తు విషయంలో నెలకొన్న సందేహాలకు తెరపడింది. ప్రాజెక్టును దాని పూర్తిస్థాయి ఎత్తయిన 45.72 మీటర్ల వద్దే నిర్మించనున్నట్లు పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) అధికారికంగా స్పష్టం చేసింది. దీంతో ప్రాజెక్టులో 194.60 టీఎంసీల నీటిని నిల్వ చేసేందుకు మార్గం సుగమమైంది. పీపీఏ తన తరువాయి 2లో..

## ఉగ్రవాదానికి భారత్ తలొగ్గదు: ప్రధాని మోదీ



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్ర దాడి జరిగి నేటికి ఏడాదైంది. ఈ నేపథ్యంలో దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రధాని మోదీ నివాళులర్పించారు. వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ.. 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. పహల్గామ్‌లో ఉగ్ర దాడి దేశం మొత్తాన్ని కలచివేసిందని మోదీ అన్నారు. ఈ విషాదాన్ని, ఇందులో మరణించిన అమాయకులను ఎప్పటికీ మరచిపోలేమన్నారు. వారిని స్మరించుకుంటున్నట్లు తెలిపారు. ఆ దాడిలో తమ తరువాయి 2లో..

## భారత్ జోలికి వస్తే..

# పాక్‌కు రాజ్‌నాథ్‌సింగ్ వార్నింగ్


పహల్గాం ఉగ్రదాడికి ఏడాది

జర్మనీ నుంచి పాక్‌కు హెచ్చరికలు జారీ చేసిన రాజ్‌నాథ్

భారత్ సైనిక శక్తి మరింత పెరిగిందని వ్యాఖ్య

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

పహల్గాం ఉగ్ర దాడి జరిగి నేటికి ఏడాది పూర్తయ్యింది. ఈక్రమంలోనే రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పాకిస్థాన్‌కు వార్నింగ్ ఇచ్చారు. జర్మనీలో ఏర్పాటు చేసిన ఓ సభలో ఆయన మాట్లాడుతూ భారత్‌ను ప్రమాదంలో పడెయ్యాలని చూస్తే దేశ ప్రతిస్పందన ఎలా ఉంటుందో చూస్తారంటూ వార్నింగ్ ఇచ్చారు. "ఇప్పటి వరకు భారత్ చరిత్రను పరిశీలిస్తే కావాలని ఎవరిపైనా దాడి చేయలేదు. పొరుగుదేశాలు భారత్‌ను ప్రమాదంలో పడెయ్యాలని చూస్తే 'డాట్, డాట్, డాట్..' ప్రతిస్పందన అదే స్థాయిలో ఉంటుంది" అని పాక్ పేరును ప్రస్తావించకుండా వ్యాఖ్యానించారు. పొరుగుదేశాలన్నీ తరువాయి 2లో..



## ఎడిటోరియల్

# జగన్ కేసీఆర్ మూడో ఫ్రంట్ ముచ్చట్లు ?

అలా జరుగుతుందా ఈ ఇద్దరు నేతలూ మూడో ఫ్రంట్ కడతారా. దేశ రాజకీయాల్లో కీలకమైన మలుపు తిప్పుతారా ఇవన్నీ ప్రశ్నలే. ఇంకా చెప్పాలీ అంటే ఊహాగానాలే కూడా. ఎందుకంటే ఈ ఇద్దరూ రాజకీయంగా మంచి స్నేహితులు అని ప్రచారంలో ఉన్నా ప్రస్తుతం ఇద్దరి రాజకీయాలూ కొంత ప్రతికూల వాతావరణంలో సాగుతున్నాయి. ఇద్దరూ మాజీ సీఎంలు అయ్యారు. ఇద్దరూ విపక్షంలోకి వచ్చేసారు. రెండు చోట్లా బలమైన ముఖ్యమంత్రులతో పోరాటం చేయాల్సి వస్తోంది. దానికి తోడు ఇద్దరి రాజకీయ ప్రత్యర్థులు వేరుగా ఉన్నారు. ఏపీలో టీడీపీతో జగన్ ఫైట్ చేస్తున్నారు. అవతల కాంగ్రెస్ తో కేసీఆర్ రాజకీయ యుద్ధం చేస్తున్నారు. అంతే కాదు జగన్ బీజేపీ పట్ల సాఫ్ట్ కార్నర్ తో ఉంటున్నారు. కేసీఆర్ కి తెలంగాణాలో బీజేపీ కూడా ఒక రాజకీయ ప్రత్యర్థి గానే ఉంది అన్నది రాజకీయ విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. ఇదిలా ఉంటే కేంద్రంలోని బీజేపీ నాయకత్వం లో నడిచే ఎన్డీయే ప్రభుత్వం ఏ బిల్లు ప్రవేశపెట్టినా జగన్ పార్టీ వైసీపీ మద్దతు ఇస్తోంది. తాజాగా డీలిమిటేషన్ విషయంలో దక్షిణాది అంతా కూడా తమకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని గగ్గోలు పెడుతున్న వేళ జగన్ మద్దతు ఇచ్చారు. అక్కడితో ఆగకుండా ఆయన జాతీయ స్థాయిలో విపక్షాల తీరుని గట్టిగా విమర్శించారు. బీజేపీకి మద్దతుగా మాట్లాడారు. ఇదే మరింతగా న్యూట్రల్ రాజకీయ వర్గాలకు సైతం ఆగ్రహం కలిగేలా చేసింది అని అంటున్నారు. జగన్ బీజేపీకి సరెండర్ అయిపోయారు అంటూ కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నుంచి విమర్శలు వచ్చిపడ్డాయి. ఈ నేపథ్యంలో వైఎస్సార్ కి అత్యంత సన్నిహితుడు జగన్ వైసీపీని పెట్టిన తొలి నాళ్ళలో ఆయనతో కలిసి పనిచేసిన మాజీ ఎమ్మెల్యే సీనియర్ నాయకుడు గోనే ప్రకాశరావు అయితే జగన్ తీరుని పూర్తిగా తప్పుపట్టారు. జగన్ ఉంటే ఎన్డీయేలో ఉండాలి లేకపోతే ఇండియా కూటమిలో ఉండాలి. అటూ ఇటూ కాకుండా ఏమిటీ రాజకీయ వైఖరి అంటూ గోనె దుయ్యబెట్టారు. కాంగ్రెస్ కి మద్దతు ఇవ్వడం ఇష్టం లేకపోతే కేసీఆర్ తో కలసి జగన్ మూడో ఫ్రంట్ ఏర్పాటు చేసుకోవచ్చు కదా అని కీలక సలహా కూడా ఇచ్చారు. మీ ఇద్దరూ మిత్రులే కదా అని కూడా అన్నారు. ఈ విధంగా బయట ఉంటూ ఎన్డీయేకు మద్దతు ఇవ్వడమేంటని ఎకసెక్కమాడారు. గోనె ప్రకాశరావు ఇచ్చిన సలహా బాగానే ఉన్నా అది కుదిరే పనేనా అని అంటున్నారు. కేసీఆర్ సీఎం గా ఉన్నపుడు బీఆర్ఎస్ పేరుతో ప్రయోగాలు చేసిందే మూడో ఫ్రంట్ కోసం. కానీ అసలుకే ఎసరు వచ్చింది. ఇపుడు తెలంగాణాలో అధికారం దక్కించుకోవడమే కేసీఆర్ ప్రధాన లక్ష్యం. జగన్ విషయం చూస్తే ఆయన ఏపీ గడప దాటి బయట రాజకీయాలు చేసేందుకు అసలు ఇష్టపడరు. కేవలం ఆంధ్రాకే పరిమితం అవుతూ వస్తున్నారు. పైగా బీజేపీ పట్ల సానుకూలంగా ఉంటూ వస్తున్నారు. దానికి కారణం ఎవరికీ తెలియదు కానీ కాంగ్రెస్ వ్యతిరేకత అని అంటున్నారు. ఇక 2029 లో దేశంలో రెండే కూటములు పోటీ పడే సీన్ ఉంది. అవి ఎన్డీయే ఇండియా కూటములు. జగన్ కి ఇండియా కూటమి బహు దూరం. అందులో కాంగ్రెస్ ఉంది కాబట్టి చేరే ప్రసక్తి లేదు. అలాగని ఎన్డీయేలో చేరాలీ అంటే అందులో ఇప్పటికే చంద్రబాబు పవన్ ఉన్నారు. పైగా తనకు ఉన్న మైనారిటీ ఓట్లు పోతాయని జగన్ బాహాటంగా పొత్తు పెట్టుకోరు. అలాగని బీజేపీకి కాంగ్రెస్ కి సమ దూరం పాటించేది కూడా లేదని అంటున్నారు. మొత్తం మీద జాతీయ స్థాయిలో వైసీపీది ఒక నిలకడ లేని రాజకీయం అని ప్రత్యర్థులు విమర్శిస్తున్నా వైసీపీ అధినాయకత్వం మాత్రం తన రూటే సెపరేట్ అంటోంది. సో మూడో ఫ్రంట్ ముచ్చట అయితే జగన్ కేసీఆర్ లు చేసేది ఉండదనే అంటున్నారు. ఒకవేళ బీజేపీ ఓటమి చెంది కేంద్ర రాజకీయాల్లో మూడవ కూటమిగా ఎవరైనా ముందుకు వస్తే అందులో వైసీపీ కీలకంగా వ్యవహరించవచ్చు అని అంటున్నారు. అలాంటి కూటమికి కేసీఆర్ మద్దతు కూడా ఉండే చాన్స్ ఉందని అంటున్నారు.

## 'పాడా' సమావేశంలో ప్రొటోకాల్ రగడ..

# సీఎం చంద్రబాబు ఆగ్రహం

లాభం ఉండదన్నారు. ఇలాంటి ఘటనలు క్యాడర్‌కు తప్పుడు సంకేతాలు పంపుతాయన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని పల్లా శ్రీనివాస్‌కు సూచించారు. మాజీ ఎమ్మెల్యే వర్మకు తగిన సూచనలు చేయాలని ఆదేశించారు.

కాకినాడ జిల్లా పిఠాపురంలో మిత్రపక్షాలైన టీడీపీ, జనసేన నేతల మధ్య చెలరేగిన ప్రోటోకాల్ వివాదంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. ఫ్లెక్సీలో తన ఫొటో లేదన్న కారణంతో మొదలైన ఈ గొడవ, తోపులాట వరకు దారితీయడంపై ఆయన సీరియస్‌గా స్పందించారు. ఇలాంటి ఘటనలు కూటమికి నష్టం కలిగిస్తాయని, పునరావృతం కాకుండా చూడాలని పార్టీ నేతలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

వివరాల్లోకి వెళితే... మంగళవారం పిఠాపురంలో జరిగిన 'పాడా' (పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ) సమావేశం సందర్భంగా ఈ వివాదం రాజుకుంది. కార్యక్రమానికి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫొటో లేకపోవడంపై టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఎస్వీఎస్ఎన్ వర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో జనసేన నేత పెండెం దొరబాబు కలుగజేసుకోవడంతో ఇరువురి మధ్య మాటల యుద్ధం మొదలై, తోపులాటకు దారితీసింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో కూటమి శ్రేణుల్లో ఈ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ విషయం తన దృష్టికి రావడంతో సీఎం చంద్రబాబు వెంటనే స్పందించినట్లు సమాచారం. టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు ఫోన్ చేసి, పిఠాపురం ఘటనపై ఆరా తీశారు. ముఖ్యంగా టీడీపీ నేత వర్మ ప్రవర్తించిన తీరును ఆయన తప్పుబట్టినట్టు తెలిసింది. ఫొటోలు, ప్రోటోకాల్ వంటి చిన్న విషయాల కోసం బహిరంగంగా ఘర్షణలకు దిగడం సరికాదని హితవు పలికినట్టు సమాచారం. ఏవైనా సమస్యలు, పొరపాట్లు ఉంటే వాటిని పార్టీ అధిష్ఠానం లేదా ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకురావాలని, అంతేకానీ వీధుల్లో గొడవపడటం సరైన పద్ధతి కాదని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలో పార్టీల మధ్య అంతర్గత క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని చంద్రబాబు నొక్కిచెప్పినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో ఎస్వీఎస్ఎన్ వర్మకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని పల్లా శ్రీనివాసరావును ఆయన ఆదేశించారు. మరోవైపు ఈ ఘటన తర్వాత సోషల్ మీడియాలో టీడీపీ, జనసేన కార్యకర్తల మధ్య మాటల యుద్ధం మొదలైంది. దీంతో వివాదం మరింత ముదరకముందే దానికి ఫుల్‌స్టాప్ పెట్టాలనే ఉద్దేశంతో అధిష్ఠానం రంగంలోకి దిగినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# శ్రీసిటీలో మరో లక్షన్నర మందికి ఉపాధి అవకాశాలు

దేశంలోనే తొలిసారిగా విద్యుత్ చార్జీలను 'ట్రూ డౌన్' చేశామని, ఇకపై రాష్ట్రంలో 'ట్రూ అప్' అనే మాటే ఉండదని మంత్రి పారిశ్రామికవేత్తలకు స్పష్టం చేశారు. వచ్చే సాధారణ ఎన్నికల నాటికి విద్యుత్ ఛార్జీలను తగ్గించి, ఆ తర్వాతే ప్రజల ముందుకు వెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. పారిశ్రామికవేత్తలకు విద్యుత్ శాఖ తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిశ్రమల స్థాపనకు సానుకూల వాతావరణం ఏర్పడిందన్నారు. శ్రీసిటీలో ప్రస్తుతం 31 దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడం వల్ల 70 వేల మందికి పైగా ప్రత్యక్ష ఉపాధి పొందుతున్నారని, భవిష్యత్తులో ఈ సంఖ్య 1.50 లక్షలకు చేరుకుంటుందని మంత్రి వివరించారు. స్థానిక యువతకు ఉపాధి కల్పించే పరిశ్రమలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం విద్యుత్ రాయితీలను కూడా ఇస్తోందని వెల్లడించారు.

**లో-వోల్టేజ్ సమస్యల పరిష్కారం:**

శ్రీసిటీ పారిశ్రామిక ప్రాంతానికి ఇకపై లో-వోల్టేజ్ సమస్యలు, విద్యుత్ అంతరాయాలు ఉండవని మంత్రి స్పష్టం చేశారు. శ్రీసిటీతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకే రూ.165 కోట్లతో నిర్మించిన రాచెర్ల 220/132 కేవీ సబ్-స్టేషన్‌ను నేడు అందుబాటులోకి తెచ్చినట్లు గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా వోల్టేజ్ సమస్యల పరిష్కారానికి రూ.6 వేల కోట్లతో కొత్త సబ్-స్టేషన్లు నిర్మిస్తున్నట్లు, అలాగే పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ లాంటి పథకాల ద్వారా సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. శ్రీసిటీకి కొత్త సబ్ స్టేషన్ కేటాయించడంపై పారిశ్రామికవేత్తలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

**సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ..**

శ్రీసిటీ పారిశ్రామికవేత్తలు వ్యక్తపరిచిన పలు అంశాలపై ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్. లోతేటి స్పందించారు. శ్రీసిటీకి అంతరాయం లేని విద్యుత్తు సరఫరాకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. స్థానికంగా ఎదురయ్యే విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారం కోసం ఏపీట్రాన్స్‌కో, ఏపీఎస్పీడీసీఎల్ అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రతి నెలా మొదటి బుధవారం పారిశ్రామికవేత్తలతో సమీక్షా సమావేశం నిర్వహిస్తామన్నారు. విద్యుత్ నాణ్యతను పెంచేందుకు ప్రత్యేక బృందం ఏర్పాటుతో పాటు, శ్రీసిటీలో నూతనంగా మరో సబ్-స్టేషన్, స్విచ్చింగ్ స్టేషన్లు కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

# ఉత్తరాంధ్రకు మరో భారీ ప్రాజెక్ట్

వ్యయంతో 125 మెగావాట్ల హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యూవబుల్ పవర్ ప్రాజెక్ట్‌ను నిర్మించనుంది. ఈ రెండు ప్రాజెక్టులు వచ్చే రెండేళ్లలో పూర్తి కానున్నాయి.

**త్వరలో రాయలసీమలో మరో భారీ ప్లాంట్**

రెన్యూ సంస్థ నిర్మించే సోలార్ ఇంగాట్-వేఫర్ తయారీ యూనిట్, హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యూవబుల్ పవర్ ప్రాజెక్టుల ద్వారా సుమారు 2,100 మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. దీంతో స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు లభించనున్నాయి. రాష్ట్రంలో క్లీన్ ఎనర్జీని భారీ ఎత్తున ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకెళ్తున్నారు. ఇంధన రంగం బలోపేతమైతే పారిశ్రామిక, వ్యవసాయ, సేవా రంగాలు వేగంగా వృద్ధి చెందుతాయని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో ఏపీని రెన్యువబుల్ ఎనర్జీకి కేంద్రంగా నిలబెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి అడుగులు వేస్తున్నారు. గతేడాది నవంబర్‌లో విశాఖపట్నంలో జరిగిన సీఐఐ పార్టనర్ సమ్మిట్‌కు హాజరైన రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ రాష్ట్రంలో దశలవారీగా రూ.82,000 కోట్ల పెట్టుబడులు పెడతామని ప్రకటించింది. దీంట్లో భాగంగా అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు పనులను ప్రారంభించనుండగా, త్వరలోనే సుమారుగా రూ.22,000 కోట్లతో దేశంలోనే అతిపెద్ద హైబ్రిడ్ రిన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టులలో ఒకదాన్ని అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ ప్రక్రియ చేపట్టనుంది. 2014-19 మధ్య కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడే 2015లో కళ్యాణదుర్గంలో విండ్ ప్రాజెక్ట్‌తో రాష్ట్రంలోకి రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ అడుగుపెట్టింది. 717 మెగావాట్ల విండ్, 60 మెగావాట్ల సోలార్ ఎనర్జీ సామర్థ్యంతో ఏపీలోని రెన్యూ ఎనర్జీ గ్లోబల్ ప్లాంట్లు ఇప్పటికే పని చేస్తున్నాయి.

**ఉత్తరాంధ్రలో అభివృద్ధి జోరు.. పెట్టుబడుల హోరు**

కూటమి ప్రభుత్వం వచ్చాక ఉత్తరాంధ్రకు పరిశ్రమలు వరుస కడుతున్నాయి. ఇప్పటికే ఆర్సెలార్ మిట్టల్, కాగ్నిజెంట్‌కు వంటి ప్రముఖ సంస్థలకు శంకుస్థాపన చేసి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. టీసీఎస్ ఇప్పటికే కార్యకలాపాలను ప్రారంభించింది. ఈ నెలలో అతిపెద్ద అంతర్జాతీయ పెట్టుబడి గూగుల్ సంస్థకు శంకుస్థాపన చేయనున్నారు. సాఫ్ట్‌వేర్, ఎనర్జీ, స్టీల్, మెడ్ టెక్, ఫార్మా వంటి రంగాల్లో ఉత్తరాంధ్ర ప్రాంతం భారీగా పెట్టుబడులను ఆకర్షిస్తోంది. అలాగే భోగాపురం ఎయిర్ పోర్టు త్వరలో అందుబాటులోకి రానుంది. మరోవైపు పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా కూడా ఉత్తరాంధ్రలో అభివృద్ధి పెద్ద ఎత్తున చోటు చేసుకుంటోంది.

**ముఖ్యమంత్రి పర్యటన వివరాలు**

ఉదయం 09:30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి నుంచి జెడ్ చింతువకు బయలుదేరి వెళతారు. 11:10 గంటలకు రెన్యూ గ్లోబల్ ఎనర్జీ సంస్థ శంకుస్థాపనలో కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమాన్ని ముగించుకుని మధ్యాహ్నం 02:35 గంటలకు అమరావతి చేరుకుంటారు.

# భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 30

భారత రాజ్యాంగం మైనారిటీల హక్కులను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇందులో ముఖ్యంగా ఆర్టికల్ 30 మతపరమైన మరియు భాషాపరమైన మైనారిటీలకు తమకు నచ్చిన విద్యా సంస్థలను స్థాపించి, నిర్వహించే హక్కును హామీ ఇస్తుంది. ఈ హక్కు ద్వారా మైనారిటీలు తమ సంస్కృతి, భాష, మతపరమైన ప్రత్యేకతలను కాపాడుకుంటూ విద్యా సంస్థలను నిర్వహించుకునే స్వేచ్ఛ పొందుతున్నారు. ఆర్టికల్ 30 ప్రకారం, మైనారిటీలు తమకు అనుకూలమైన విద్యా సంస్థలను స్థాపించడం మాత్రమే కాకుండా, వాటి నిర్వహణ, సిబ్బంది నియామకం, అనుబంధాలు వంటి అంశాలపై పూర్తి స్వాతంత్ర్యాన్ని కలిగి ఉంటారు. అలాగే, ప్రభుత్వ సహాయం మంజూరు చేసే సమయంలో మైనారిటీ స్థితిని ఆధారంగా చేసుకుని ఎటువంటి వివక్ష చూపకూడదని రాజ్యాంగం స్పష్టం చేస్తుంది. మైనారిటీ విద్యాసంస్థలు మెజారిటీ సంస్థలతో సమానంగా వ్యవహరించబడాలి. అయితే, ఈ హక్కులు సంపూర్ణ స్వేచ్ఛ కాదని కూడా స్పష్టంగా చెప్పబడింది. విద్యా ప్రమాణాలు మెరుగుపరచడం, విద్యార్థుల సంక్షేమం కాపాడటం, దుర్వినియోగాన్ని నివారించడం వంటి అంశాల




కోసం ప్రభుత్వం విధించే సహేతుక నిబంధనలు మైనారిటీ సంస్థలు పాటించాల్సిందే. ఈ హక్కుల ఉద్దేశ్యం మైనారిటీల విద్యా అభివృద్ధిని ప్రోత్సహించడం మాత్రమే కాకుండా, వారి ప్రత్యేక గుర్తింపును భద్రపరచడమే. దేశంలోని వైవిధ్యాన్ని కాపాడటంలో మైనారిటీ వర్గాల రాజ్యాంగం గుర్తిస్తూ, వారికి ప్రత్యేక రక్షణను కల్పించింది.

**కేసులో ఉదాహరణ 1:** సెయింట్ జేవియర్స్ కళాశాల వర్సెస్ గుజరాత్ రాష్ట్రం కేసులో మైనారిటీ విద్యా సంస్థలు తమ సమాజానికి చెందిన విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వవచ్చని, అయితే అడ్మిషన్ ప్రక్రియ న్యాయంగా, పారదర్శకంగా ఉండాలని కోర్టు పేర్కొంది.

**కేసులో ఉదాహరణ 2:** డిఎవి కళాశాల వర్సెస్ పంజాబ్ రాష్ట్రం కేసులో మైనారిటీ సంస్థలకు తమకు నచ్చిన ఉపాధ్యాయులను నియమించుకునే హక్కు ఉందని కోర్టు తెలిపింది. సంస్థ స్వభావాన్ని కాపాడుకోవడం కోసం ఈ హక్కు అత్యంత ముఖ్యమని నొక్కి చెప్పింది.

**కేసులో ఉదాహరణ 3:** పి.ఎ. ఇనామ్దార్ వర్సెస్ మహారాష్ట్ర రాష్ట్రం కేసులో ఈ కేసులో ప్రైవేట్ మైనారిటీ మరియు నాన్-మైనారిటీ ప్రొఫెషనల్ విద్యాసంస్థలలో ప్రభుత్వ జోక్యం పరిమితులను సుప్రీంకోర్టు నిర్దేశించింది. ముఖ్యంగా, ప్రభుత్వ కోటాలు విధించడం సరికాదని పేర్కొంది.

జె. కనక దుర్గ లక్ష్మీ
ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ (IHR)
ఉత్తరాంధ్ర ఇంచార్జి.

మొదటి పేజీ తరువాయి

## రూ.3 వేలకు కక్కుర్తిపడి.. 26 ప్రాణాలు బలి..

ఏప్రిల్ 22న దాడి జరగడానికి కొన్ని గంటల ముందు మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో ఆ ఉగ్రవాదులు బైసరన్ లోయలోని ఒక కంచె వెనకాల దాక్కొన్నారు. ఆ విషయాన్ని పర్వేజ్ అహ్మద్, బషీర్ అహ్మద్‌లు గుర్తించారు. అప్పుడు కూడా పోలీసులకు కానీ.. స్థానిక టూరిస్ట్ ఆపరేటర్లకు కానీ వీరు సమాచారం ఇవ్వలేదని వెల్లడైంది. ఆ ఇద్దరూ తమ గుర్రాలు ఎక్కడానికి పర్యాటకులు ఎవరైనా వస్తారా..? అని మాత్రమే చూసుకున్నారు. మధ్యాహ్నం ఒంటిగంటన్నర సమయంలో కొందరు రాగానే వారిని పహల్గాంలోని బైసరన్‌లోయకు తీసుకెళ్లారు. ఆ తర్వాత కొన్ని గంటలకు అక్కడ కాల్పుల మోత వినిపించడం, ఆ వాతావరణమంతా రక్తసిక్తమవడాన్ని చూశారు. దాంతో తమకేం సంబంధం లేదన్నట్టుగా నిశ్శబ్దంగా అక్కడినుంచి జారుకున్నారని తెలిసింది. ఎన్ఐఏ వారిని గత ఏడాది జూన్ 22న అరెస్టు చేసింది. డిసెంబర్‌లో ఫైల్ చేసిన ఛార్జ్‌షీట్‌లో సాజిద్ జట్ పేరుతో పాటు ఆ స్థానికుల పేర్లను చేర్చింది.

## మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు కన్నుమూత

ఎన్నికయ్యారు. 1984లో నెల రోజులపాటు ఉమ్మడి ఏపీ సీఎంగా పనిచేశారు. ఎన్టీఆర్, మర్రి చెన్నారెడ్డి, అంజయ్య హయాంలో మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. నాదెండ్ల భాస్కర రావు మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం తెలిపారు. భాస్కర రావు కుమారుడు, ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను సీఎం ఫోన్‌లో పరామర్శించారు.

**నాదెండ్ల భాస్కరరావు ఆత్మకు శాంతి చేకూరాలి: పవన్ కల్యాణ్**

నాదెండ్ల భాస్కరరావు మృతిపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంతాపం ప్రకటించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. నాదెండ్ల భాస్కరరావు 70వ దశకం నుంచి ప్రజా జీవితంలో ఉన్నారని, న్యాయవాదిగా, రాజకీయవేత్తగా ఆయనకున్న పరిజ్ఞానం ఎంతో విలువైనదని అన్నారు. ఆయన కుమారుడు, మంత్రి నాదెండ్ల మనోహర్ పితృవియోగ బాధ నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈమేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

## పోలవరంపై సందేహాలకు తెర.. పూర్తి ఎత్తుతోనే నిర్మాణం

అధికారిక వెబ్‌సైట్‌లో ఈ వివరాలను పొందుపరచడంతో ప్రాజెక్టు భవిష్యత్తుపై స్పష్టత వచ్చింది. ఇటీవల కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి వీఎల్ కాంతారావు ప్రాజెక్టును సందర్శించిన తర్వాత ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆయన పర్యటనకు ముందు, ప్రాజెక్టును తొలి దశలో 41.15 మీటర్లకే పరిమితం చేస్తారన్న సమాచారం పీపీఏ వెబ్‌సైట్‌లో ఉండేది. అయితే, కాంతారావు పర్యటన అనంతరం ఆ వివరాలను సవరించి, గరిష్ఠ నీటిమట్టం వివరాలను చేర్చారు. ప్రాజెక్టు రెండో దశకు అవసరమైన అటవీ, పర్యావరణ అనుమతులు, భూసేకరణ, పునరావాసం వంటి అంశాలను కేంద్ర ప్రభుత్వమే పర్యవేక్షిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ హామీతో రెండో దశ పనులకు కేంద్రం సిద్ధమవుతోందన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మరోవైపు, ప్రాజెక్టు తొలిదశ పనులను వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తిచేయాలని జల వనరుల శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే స్పిల్‌వే నిర్మాణం పూర్తవగా, ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యాం పనులు వేగంగా సాగుతున్నాయి. ప్రాజెక్టు పూర్తయితే 10.13 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణతో పాటు, కృష్ణా బేసిన్‌కు 80 టీఎంసీల నీటి తరలింపు, తాగునీరు, 960 మెగావాట్ల విద్యుదుత్పత్తి వంటి ప్రయోజనాలు చేకూరనున్నాయి. అయితే, రెండో దశ పనులు ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారనున్నాయి. రెండో దశ కోసం సుమారు 86,000 నిర్వాసిత కుటుంబాలను తరలించాల్సి ఉండగా, భూసేకరణ, పునరావాసానికి రూ.28,561 కోట్లకు పైగా ఖర్చవుతుందని అంచనా.

## ఉగ్రవాదానికి భారత్ తలొగ్గదు: ప్రధాని మోదీ

ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబాలకు ప్రధాని సానుభూతి వ్యక్తం చేశారు. దుఃఖంలో, సంకల్పంలోనూ దేశం మొత్తం ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉగ్రవాదానికి భారత్ ఎప్పటికీ తలొగ్గదని స్పష్టంచేశారు. ఉగ్రవాదుల కుట్రలు ఎప్పటికీ సఫలం కావన్నారు. కాగా.. గతేడాది ఏప్రిల్ 22న పర్యాటకులపై ముష్కరులు విచక్షణారహితంగా దాడి చేశారు. హిందువులే లక్ష్యంగా జరిగిన ఈ దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిని ప్రపంచమంతా తీవ్రంగా ఖండించింది. అనంతరం భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టి పాకిస్థాన్‌లోని ఉగ్రమూకల క్యాంపులను నేలమట్టం చేసింది.

## భారత్ జోలికి వస్తే.. పాక్‌కు రాజ్‌నాథ్‌సింగ్ వార్నింగ్

సఖ్యతగానే ఉన్నాయని, సమస్యలను సృష్టించేది ఆ ఒక్కటి మాత్రమేనని పరోక్షంగా పాక్‌పై విమర్శలు గుప్పించారు. భారత సైనిక వ్యవస్థ ఇంతకుముందు కంటే దృఢంగా మారిందని, ఆపరేషన్ సిందూర్‌లో ఏం చేసిందో మీకు తెలిసే ఉంటుంది కదా! అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. భవిష్యత్తులో భారత్ తమ పట్ల తప్పుగా వ్యవహరిస్తే కోల్‌కతాపై దాడి చేస్తామని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల హెచ్చరికలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పహల్గాం దాడి ఘటనకు ఏడాది పూర్తయిన వేళ రక్షణ మంత్రి పాక్‌కు వార్నింగ్ ఇవ్వడం గమనార్హం. 'గతేడాది ఏప్రిల్ 22న పిరికిపందలు చేసిన పహల్గాం ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయకులకు నా హృదయపూర్వక నివాళులు. వారి కుటుంబ సభ్యుల బాధను మేం ఎల్లప్పుడూ పంచుకుంటాం. జాతికి తగిలిన దెబ్బను ఎప్పటికీ మర్చిపోలేం' అని రాజ్‌నాథ్ సింగ్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

# సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత

## ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలు





**అనకాపల్లి, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్:22**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. గురువారం రాంబిల్లి మండలం గజిరెడ్డిపాలెంలో నిర్వహించనున్న 'రెన్యూ ఫోటోవోల్టాయిక్స్' ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ పోలీసు అధికారులు, సిబ్బందికి కీలక దిశానిర్దేశాలు జారీ చేశారు. భద్రతా ఏర్పాట్లలో ఎటువంటి లోపాలు చోటుచేసుకోకుండా ముందస్తు ప్రణాళికతో పని చేయాలని సూచించారు. కేటాయించిన బాధ్యతలను అత్యంత నిబద్ధతతో నిర్వర్తించాలని, ప్రతి అధికారి తన పరిధిలో పూర్తి అప్రమత్తతతో ఉండాలని ఆదేశించారు. కార్యక్రమ ప్రాంగణం పరిసర ప్రాంతాల్లో విస్తృత భద్రతా బందోబస్తు ఏర్పాటు చేయాలని, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించేందుకు ప్రత్యేక ట్రాఫిక్ ప్లాన్ అమలు చేయాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై నిశిత నిఘా ఉంచాలని, చెక్‌పోస్టుల వద్ద కఠిన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అధికారుల మధ్య సమన్వయం అత్యంత కీలకమని, కమ్యూనికేషన్‌లో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు క్విక్ రెస్పాన్స్ టీమ్స్‌ను సిద్ధంగా ఉంచాలని సూచించారు. అలాగే ఫైర్, మెడికల్, రెవెన్యూ శాఖలతో సమన్వయం చేసి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని చెప్పారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, కార్యక్రమం సజావుగా, విజయవంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్పీ స్పష్టం చేశారు.

# తగరపువలస హైవేపై ఘోర ప్రమాదం

## లారీ ఢీకొని వృద్ధుడు మృతి



**తగరపువలస, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :22**

తగరపువలస సమీపంలోని జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సుమారు 70 ఏళ్ల వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందాడు. భీమిలి ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతిరావు తెలిపిన వివరాల ప్రకారం ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం, వృద్ధుడు తగరపువలస దాటి పున్నమి రెస్టారెంట్ సమీపంలో రహదారి దాటుతుండగా శ్రీకాకుళం వైపు అతివేగంగా వస్తున్న లారీ ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న వెంటనే భీమిలి ట్రాఫిక్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ సంఘటన అనంతరం పరారైనట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడి గుర్తింపునకు చర్యలు కొనసాగుతున్నాయి. ఇదిలా ఉండగా తగరపువలస, శ్రీకాకుళం జాతీయ రహదారిపై అతివేగం, నిర్లక్ష్య వాహనదారుల కారణంగా ప్రమాదాలు పెరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేగ నియంత్రణ చర్యలు కఠినంగా అమలు చేయాలని వారు కోరుతున్నారు.

# ఎస్‌బీఐలో రూ.6.87 కోట్ల రుణ మోసం కేసులో బ్యాంక్ అధికారి అరెస్టు

**రాజమండ్రి సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 22**

2019 సంవత్సరం జూన్ 15 నుండి సెప్టెంబర్ 4 మధ్య కాలంలో కవల వెంకట నరసింహం అనే వ్యక్తి, తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలం ప్రక్కిలంకలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ సిబ్బందితో కుమ్మక్కై సుమారు రూ.6.87 కోట్ల విలువ గల 25 ఏ ఏ బి ఎల్ రుణాలను మోసపూరితంగా పొందిన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై బ్యాంక్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్ 22/2024 కింద ఐపీసీ సెక్షన్లు 420, 409,120 బి ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ చట్టం, 1988 సెక్షన్ 13(2) ప్రకారం సీఐడీ విభాగంలో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. దర్యాప్తులో భాగంగా, ప్రక్కిలంక ఎస్‌బీఐ బ్రాంచ్‌లో ఫీల్డ్ ఆఫీసర్-కమ్-డిప్యూటీ మేనేజర్ (అడ్వాన్స్)గా పనిచేసిన కొవ్వాసి వెంకటరావు దొరను ఏప్రిల్ 22న అరెస్టు చేశారు. ఈ చర్య సీఐడీ ఈఓడబ్ల్యూ ఎస్పీ ఎస్. శ్రీధర్ పర్యవేక్షణలో, కేసు దర్యాప్తు అధికారి అదనపు ఎస్పీ శ్రీమతి అస్మా ఫరీన్ చేత చేపట్టబడింది. అరెస్టు చేసిన ముద్దాయిని అవినీతి నిరోధక చట్టం కేసుల విచారణకు ప్రత్యేక న్యాయమూర్తి, రాజమహేంద్రవరం కోర్టులో హాజరుపరచగా, కోర్టు రెండు వారాల జ్యుడీషియల్ రిమాండ్ విధించినట్లు అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, సీఐడీ,రీజనల్ ఆఫీసు,రాజమండ్రి అస్మా ఫరీన్ వెల్లడించారు.

# అనుమతులేకుండా నిర్మాణాలా?

# గీతంపై వైసీపీ తీవ్ర ఆరోపణలు

**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ 22**

విశాఖలో గీతం యూనివర్శిటీ భూదోపిడీ, అక్రమ నిర్మాణాలపై వైఎస్సార్సీపీ విద్యార్థి, యువజన విభాగాలు చేపట్టిన నిరసన కార్యక్రమంలో పలువురు నేతలు తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ భూముల బదలాయింపులో నిబంధనలు ఉల్లంఘించారని, భూబదలాయింపుకు ముందే నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ, గీతం యూనివర్శిటీ భూములపై ఎలాంటి అనుమతులతో నిర్మాణాలు చేపడుతున్నారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలైన స్టీల్ ప్లాంట్, ఆంధ్రా యూనివర్సిటీలను పక్కనపెట్టి ప్రైవేట్ సంస్థలకు ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. జిల్లా అధ్యక్షుడు కేకే రాజు మాట్లాడుతూ, ప్రభుత్వ భూములు విద్యాసంస్థలకు ఇస్తే ఎస్సీ, ఎస్టీ వర్గాలకు 25 శాతం సీట్లు కేటాయించాల్సిన నిబంధనను పాటించడం లేదన్నారు. భూబదలాయింపు పూర్తికాకముందే ఆక్రమిత భూముల్లో నిర్మాణాలు చేపట్టడం తీవ్ర ఆందోళనకరమని పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మళ్ల విజయ ప్రసాద్ మాట్లాడుతూ, క్రీడలు, విద్య పేరుతో ప్రజలపై భారం మోపుతూ భూములను దోచుకుంటున్నారని ఆరోపించారు. గాజువాక సమన్వయకర్త తిప్పల






శ్రీనివాస్ దేవన్ రెడ్డి మాట్లాడుతూ, భూముల కబ్జాలు పెరిగిపోతున్నాయని విమర్శించారు. తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు మాట్లాడుతూ, భారీ విలువైన భూములను క్రమబద్ధీకరణ పేరుతో అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఉరుకూటి రామచంద్రరావు మాట్లాడుతూ, గీతం యూనివర్శిటీ దశాబ్దాలుగా భూములను అక్రమంగా వినియోగిస్తోందన్నారు. రాష్ట్ర విద్యార్థి విభాగం నేత ద్రోణంరాజు శ్రీ వాత్సవ్ మాట్లాడుతూ, ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోలగాని హరి వెంకత కుమారి , కట్టమురి సతీష్ , జియ్యని శ్రీధర్, రొంగాలి జగ్గన్నాధం , సతీష వర్మ , పోతిన హనుమత్ , పెడాడ రమణి కుమారి తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నరు.

# "పార్కుల్లో నడకపై పన్ను" అసత్య ప్రచారం

*తప్పుడు, తప్పుదారి పట్టించే ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు, వాకర్లకు విజ్ఞప్తి.*

*పార్కుల్లో నడకకు జీవీఎంసీ ఎలాంటి రుసుములు వసూలు చేయడం లేదు.*

*స్వర్ణభారతి ఇండోర్ స్టేడియం మరియు శివాజీ పార్క్‌లలో మాత్రమే నిర్వహణ కొరకు స్వల్ప వినియోగ రుసుములు.*

**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్,ఏప్రిల్ 22**



పార్కుల్లో నడకపై పన్ను విధించారన్న ప్రచారం పూర్తిగా అసత్యమని గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ జీవీఎంసీ స్పష్టం చేసింది. నగరంలో ప్రజల ఆరోగ్యం, వినోదాన్ని దృష్టిలో ఉంచుకుని గత రెండేళ్లలో సుమారు రూ.35 కోట్ల వ్యయంతో సుమారు 45 పార్కులను అభివృద్ధి చేసినట్లు తెలియజేసింది. అలాగే మరో రూ.30 కోట్ల వ్యయంతో పలు క్రీడా మైదానాలు, స్టేడియాలను ఆధునీకరించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొంది. ప్రస్తుతం నగరంలోని ఏ పార్కులోనూ వాకర్ల నుండి ఎలాంటి రుసుములు లేదా పన్నులు వసూలు చేయడం లేదని, కేవలం శివాజీ పార్క్‌లో మాత్రమే గత 25 సంవత్సరాలుగా ఎలాంటి పెంపు లేకుండా రూ.75/- నెలకు స్వల్ప రుసుము వసూలు చేస్తున్నట్లు తెలిపారు. మిగిలిన సుమారు 180 పార్కులను జీవీఎంసీ ప్రత్యక్షంగా లేదా నివాసితుల సంక్షేమ సంఘాలతో కలిసి నిర్వహిస్తోందని, ఎక్కడా వాకింగ్ ఫీజు విధించలేదని స్పష్టం చేశారు. ఇటీవల స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంను రూ.18 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసి, ఎటువంటి ప్రైవేట్ సంస్థలకు అప్పగించకుండా జీవీఎంసీ స్వయంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాకర్లకు తాగునీటి సదుపాయాలతో కూడిన శుభ్రమైన నడక ట్రాక్ ఏర్పాటు చేయబడినట్లు పేర్కొన్నారు. నిర్వహణ ఖర్చుల నిమిత్తం రోజుకు రూ.2 (నెలకు రూ.60 / సంవత్సరానికి రూ.720) మాత్రమే స్వల్ప వినియోగ రుసుము వసూలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ స్వల్ప రుసుము చెల్లిస్తూ స్వర్ణభారతి ఇండోర్ స్టేడియం మరియు శివాజీ పార్క్‌లలో పెద్ద సంఖ్యలో వాకర్లు సౌకర్యాలను వినియోగిస్తున్నారని, ఇప్పటివరకు ఎలాంటి అభ్యంతరాలు లేవని కమిషనర్ తెలిపారు. కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేసి ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని, అలాంటి అసత్యాలను ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. గాజువాకలో రాజీవ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ మరియు ఇందిరా ప్రియదర్శిని స్టేడియంను రూ.10 కోట్ల చొప్పున అభివృద్ధి చేసి, వాటి నిర్వహణకు ప్రతి నెలా లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. శివాజీ పార్క్‌లో గత 25 సంవత్సరాలుగా నెలకు రూ.75 (రెండు నెలలకు రూ.150) రుసుము వసూలు చేస్తున్నట్లు కూడా పేర్కొన్నారు. అలాగే విశాఖపట్నం పోర్ట్ స్టేడియంలో పోర్ట్ అధికారులు నెలకు రూ.100 (సంవత్సరానికి రూ.1200) వసూలు చేస్తున్నారని, దీనితో పోలిస్తే జీవీఎంసీ కొన్ని సౌకర్యాలలో మాత్రమే రోజుకు రూ.2 అనే స్వల్ప రుసుము మాత్రమే వసూలు చేస్తున్నట్లు తెలిపారు. "పార్కుల్లో నడకపై పన్ను" అనే తప్పుడు ప్రచారాలను ప్రజలు తిరస్కరించి, నగర అభివృద్ధి మరియు నిర్వహణలో సహకరించాలని కమిషనర్ ప్రజలకు, వాకర్లకు విజ్ఞప్తి చేశారు.

# స్టేడియం యూజర్ చార్జీలు వెంటనే రద్దు చేయాలి

## వాసుపల్లి గణేష్ కుమార్



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :22**

మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) ఆధీనంలోని క్రీడా మైదానాల్లో యూజర్ చార్జీలు విధించడం వెంటనే ఉపసంహరించాలని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం దక్షిణ నియోజకవర్గంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియాన్ని వైసీపీ శ్రేణులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇందిరా ప్రియదర్శిని స్టేడియం, రాజీవ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, స్వర్ణభారతి ఇండోర్ స్టేడియం వంటి ప్రదేశాల్లో క్రీడాకారులపై రూ.12,000 నుంచి రూ.15,000 వరకు యూజర్ చార్జీలు వసూలు చేయాలన్న ప్రయత్నాలు ప్రజా వ్యతిరేక చర్యలని విమర్శించారు. క్రీడలను ప్రోత్సహించడం, ఆరోగ్య పరిరక్షణ సదుపాయాలు కల్పించడం, మైదానాలు, ఇండోర్ స్టేడియాలు, పార్కులు అందుబాటులో ఉంచడం జీవీఎంసీ బాధ్యత అని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం కాలంలో క్రీడాకారులకు ఉచిత సేవలు అందించామని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలపై భారం మోపుతున్నదని అన్నారు. ప్రజల ఆస్తిగా ఉండాల్సిన స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్తున్నారని ఆరోపించారు. కాంట్రాక్టర్ చెల్లించాల్సిన సుమారు రూ.2 కోట్ల లీజు బకాయిలపై కూడా చర్యలు తీసుకోలేని పరిస్థితిలో జీవీఎంసీ ఉందని విమర్శించారు. వెంటనే క్రీడాకారులపై విధించిన ఫీజులను రద్దు చేయాలని, లేని పక్షంలో పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు కనకారెడ్డి, సనపల రవీంద్ర, కే.సాగర్, చేపల నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ సిటీ పేరుతో పన్నుల భారం

## సిపిఎం ఆందోళన


**విశాఖసిటీ, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ 22**

గ్రేటర్ విశాఖలో నడకపై పన్ను విధించడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండించింది. ఈ పన్నును తక్షణమే రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆర్.కె.ఎస్.వి. కుమార్ డిమాండ్ చేశారు. వాకర్స్, క్రీడాకారులపై పన్నులు విధించడాన్ని నిరసిస్తూ బుధవారం ఉదయం స్వర్ణభారతి ఇండోర్ స్టేడియం ఎదుట సిపిఎం మద్దిలపాలెం జోన్ కమిటీ నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ, చంద్రబాబు ప్రభుత్వ పాలన తుగ్లక్ పాలనను మించిపోయిందని విమర్శించారు. ప్రజల ఆరోగ్యాలను కాపాడాల్సిన ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించి వాకర్స్‌పై పన్ను విధించడం సిగ్గుచేటని అన్నారు. స్మార్ట్ సిటీ పేరుతో పేద, మధ్యతరగతి ప్రజలపై ప్రతి సేవకు పన్నులు వేయడం సరైంది కాదని ప్రశ్నించారు. నడకకు పన్ను విధించడం దేశంలో ఎక్కడా లేదని పేర్కొన్నారు. నగరంలోని పార్కులు, ఇండోర్ స్టేడియంలు, కళ్యాణ మండపాలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేషన్ నిర్వహిస్తున్న పార్కులు, స్టేడియాల్లో యూజర్ ఛార్జీలు విధించి, పిపిపి విధానంలో ప్రైవేట్ వారికి అప్పగిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే విద్యుత్ చార్జీలు, ఇంటి పన్నులు, ఖాళీ స్థలాల పన్నులు, నీటి మీటర్లు, స్మార్ట్ విద్యుత్ మీటర్లు వంటి భారాలు ప్రజలపై




మోపుతున్నారని, దీనితో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఆరోగ్య రక్షణ కోసం నడిచే వాకర్స్‌పై పన్ను విధించడం అసంబద్ధమని తెలిపారు. తక్షణమే ఈ యూజర్ ఛార్జీలు రద్దు చేయాలని, లేకపోతే ప్రజా వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జోన్ కార్యదర్శి వి. కృష్ణారావు, నాయకులు కె. కుమార్, ఎల్.జె. నాయుడు, జె.ఆర్. నాయుడు, చంద్రమౌళి, ఎన్.వి. రమణ, ఆర్. శ్రీను, హైమ, చలపతి, దండు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలకు ప్రాధాన్యం పెంచుతున్న ప్రభుత్వం: ఎమ్మెల్యే గంటా



**భీమిలి, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :22**

భీమిలి నియోజకవర్గంలో క్రీడాభివృద్ధికి ప్రభుత్వం రూ. 5.94 కోట్లు వెచ్చిస్తోందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జూన్ గాలియట్ ఆయనను కలిసి చేపడుతున్న పనుల వివరాలను వెల్లడించారు. రుషికొండ బీచ్‌లో 1.5 ఎకరాల్లో రూ. 3.35 కోట్లతో వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధి పనులకు ఈనెల 25న ఉదయం 10 గంటలకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు వీఎంఆర్‌డీఏ రూ. 1.67 కోట్లు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) రూ. 1.67 కోట్లు కేటాయించాయి. కయాకింగ్, కెనోయింగ్, సర్ఫింగ్, స్టాండ్ అప్ పాడ్లింగ్, సెయిలింగ్ వంటి వాటర్ స్పోర్ట్స్‌లో 100 మంది ఆటగాళ్లకు శిక్షణ, సదుపాయాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే కొమ్మాది ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో రూ. 2.59 కోట్లతో ప్రహరీ నిర్మాణం, భవనాల మరమ్మతులు, బాస్కెట్‌బాల్ కోర్టు అభివృద్ధి, బాక్సింగ్ హాల్లో వుడెన్ ఫ్లోరింగ్ పనులు ఇప్పటికే ప్రారంభమైనట్లు తెలిపారు. పనుల్లో నాణ్యతను కచ్చితంగా పాటిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.

# ఖాళీ బిందెలతో నిరసన - అధికారులపై ఆగ్రహం





**కొత్తకోట, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ 22**

అనకాపల్లి జిల్లా రావికమతం మండలం కొత్తకోట మేజర్ పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో తీవ్ర మంచినీటి సమస్య నెలకొంది. గత ఏడు నెలలుగా కాలనీవాసులకు సరైన తాగునీటి సరఫరా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జల్ జీవన్ మిషన్ పథకం కింద ఇంటింటా కొళాయిలు ఏర్పాటు చేసినప్పటికీ, అవి కేవలం 15 రోజులపాటు మాత్రమే పనిచేసి ఆగిపోయాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ పనుల కోసం సుమారు రూ.7 కోట్లు 66 లక్షలు ఖర్చు చేసినట్లు తెలిపారు. 13-03-2024న స్థానిక శాసనసభ్యులు ధర్మశ్రీ ఈ పథకాన్ని ప్రారంభించారు. నీటి సమస్యపై గత ఏప్రిల్ 5న కూడా కాలనీవాసులు ఆందోళన చేపట్టారు. అప్పట్లో కొత్తకోట స్పెషల్ ఆఫీసర్ మరియు ఎంపీడీవో స్వయంగా పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినా, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 13-04-2026న నర్సీపట్నం ఆర్డీవోకు పీజీఆర్ఎస్ (ఏఎన్.పిఎల్ 202604133808) ద్వారా ఫిర్యాదు నమోదు చేసినప్పటికీ, పది రోజులు గడిచినా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కూడా కాలనీలో పరిస్థితిని పట్టించుకోలేదని ఆరోపించారు. తాగునీటి కోసం ఇతర ప్రాంతాల ఇళ్లకు వెళ్లి అడగాల్సిన పరిస్థితి నెలకొన్నదని, ఇది అత్యంత దుర్భరమని కాలనీవాసులు పేర్కొన్నారు. ప్రతి వ్యక్తికి రోజుకు 50 లీటర్ల సురక్షిత తాగునీరు అందించాలని ఉన్న ప్రభుత్వ మార్గదర్శకాలను స్థానిక అధికారులు అమలు చేయడం లేదని విమర్శించారు. తక్షణమే మంచినీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కాలనీవాసులు ఖాళీ బిందెలతో బిక్షాటన చేపట్టి నిరసన తెలిపారు. ర్యాలీ, ధర్నా కార్యక్రమాలు కూడా నిర్వహించారు.

## నడకతో ఆరోగ్యం - మహిళలకు ప్రణవ్ గోపాల్ పిలుపు




**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ : 22**

ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా, డాక్టర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "వనితా వేవ్ ఏ100" నడక కార్యక్రమాన్ని మహిళలు, విద్యార్థినులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ కోరారు. బుధవారం ఉదయం తన కార్యాలయంలో ఆంధ్రా యూనివర్సిటీ ఉమెన్ స్టడీస్ డైరెక్టర్ ఆచార్య పల్లవి నడక కార్యక్రమానికి ఆయనను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ, ఈ నెల 24వ తేదీ (శుక్రవారం) ఉదయం ఆర్‌కే బీచ్‌లోని కాళీమాత దేవాలయం వద్ద నుంచి నడక ప్రారంభమవుతుందని తెలిపారు. ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న వనితా వేవ్ నడకలో యూనివర్సిటీ పరిధిలోని అనుబంధ కళాశాలల మహిళా సిబ్బంది, విద్యార్థినులు, వివిధ విభాగాల మహిళా ఉద్యోగినులు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతమైన జీవనానికి నడక ఎంతో అవసరమని, ఆ అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య పల్లవి పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ పరిపాలన బాగుంది



**వలసపల్లి:( సిటిజన్ టైమ్స్): ఏప్రియల్ 22**

నూజివీడు నియోజకవర్గం, ముసునూరు మండలం, వలసపల్లి గ్రామంలోని తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు, ఎం.సురేంద్ర మాట్లాడుతూ ఎంతమందికి పింఛన్ ఇస్తున్నారో, గ్రామాలలో ఎప్పుడూ లేని విధంగా కూటమిప్రభుత్వం వచ్చాక ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలు పార్టీ కులమత బేధం లేకుండా అందు తున్నాయని తెలిపారు. మా పంచాయతీలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగిన కూటమి ప్రభుత్వం విజయం సాధిస్తుందని అన్నారు. మా ఎమ్మెల్యే కొ లుసు పార్థసారథి దృష్టికి మా గ్రామాలలో సమస్యలు తీసుకువెళ్తే వెంటనే స్పందించి, ప్రజా సేవ చేయడమే మా లక్ష్యం అని, ప్రజల సమస్యలు తీర్చటమే మా ధ్యేయమని మా గ్రామాల సమస్యలు తీరుస్తున్నారని, ప్రజలు కూటమి ప్రభుత్వం పట్ల సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారని తెలిపారు.

## సూర్య ప్రభ వాహనం పై వీరేశ్వరస్వామి

### ప్రత్యేక అలంకరణలో స్వామి వారు అమ్మవారు



**ఐ పోలవరం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 22**

మురమళ్ల: నిత్య కళ్యాణం పచ్చతోరణం గా విరాజిల్లుతున్న మురమళ్ల వీరేశ్వర స్వామి వారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవోపేతంగా అర్చకులు బ్రహ్మశ్రీ యనమండ్ర సత్య సీతారామ శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.మూడవ రోజు బుధవారం కార్యక్రమంలో భాగంగా ఉదయం గవ్యాంతం, సరస్వతి హోమం స్వామి వారికి అమ్మవారి అభిషేకం తదితర కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం సూర్య ప్రభ వాహనం పై స్వామి వారిని అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించారు. పచ్చి పూల అలంకరణలో అమ్మవారు అలిగిన సమయంలో స్వామి వారు బుజ్జగిస్తున్న శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి ప్రత్యేక ఆకర్షణ భక్తులను మంత్రముగ్దులను చేసింది. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఏర్పాట్లు ఆలయ చైర్మన్ దాట్ల రామకృష్ణం రాజు,అసిస్టెంట్ కమీషనర్ కార్యానిర్వాహణాధికారి వి.సత్యనారాయణ పర్యవేక్షించారు.

# శరవేగంగా అభివృద్ధి చెందే రాజధాని మావిగన్

**పెడన (సిటిజన్ టైమ్స్) ఏప్రిల్ 22**

వైయస్సార్సీపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపాదించిన మావిగన్ శరవేగంగా అభివృద్ధి చెందే రాజధానని వైయస్సార్సీపి శాసన మండల సభ్యురాలు వరదు కళ్యాణి వ్యాఖ్యానించారు. పెడన నియోజకవర్గం లో ఐదు జిల్లాలకు చెందిన జోన్ 3 వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా సదస్సు కృష్ణా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఐదు జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పాల హారికా రాము ఆధ్వర్యంలో పెడన పట్నంలో ది పెడన ఫంక్షన్ హాల్ నందు బుధవారంఘనంగానిర్వహించారు. ఈ సదస్కు ముఖ్యఅతిథిగా రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు వరదు కళ్యాణి పాల్గొన్నారు. ఐదు జిల్లాల నుంచి వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ అధ్యక్షులు,మండల మహిళ అధ్యక్షులు, గ్రామ మహిళ అధ్యక్షులు సదస్సులో పాల్గొన్నారు. శాసనమండలి వరుదు కళ్యాణి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యాలను ఎండగట్టాలన్నారు. ఎన్నికల హామీలను నెరవేర్చుకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఎద్దేవ చేశారు. కూటమి ప్రభుత్వంలో దౌర్జన్యాలు అరాచకాలు మహిళల పట్ల దౌర్జన్యాలు జరక్కుండా అరికట్ట ఎందుకు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్సిపి కోసం ప్రతి మహిళ ముందుండి కష్టపడి పని చేయాలని, పార్టీని బలోపేతం చేయాలని, కోటం ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాలు అక్రమాలను ప్రజలకు మహిళలకు తెలియపరిచే విధంగా ప్రతి మహిళా పనిచేయాలని పిలుపునిచ్చారు. అమరావతికి వ్యతిరేకం కాదు మావిగన్నతో రాజధాని అభివృద్ధి సుసాధ్యం : శరవేగంగా అభివృద్ధి చెందాలంటే మావిగను ప్రాంతాన్ని అమరావతి తో కలిపి రాజధాని ప్రాంతంగా ప్రకటిస్తే మావిగన్ రెండు సంవత్సరాల లోనే దేశంలో ఉన్న అత్యున్నత రాజధానులతో పాటు పోటీ పడగలదని తమ పార్టీ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపాదించిన మావిగన్ రాజధాని ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందే ప్రాంతమని, రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని చెప్పారన్నారు.మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంతాలను కలుపుతూ రాజధానిగా చేస్తే అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. లక్షల కోట్లు ఖర్చు పెట్టాల్సిన అవసరం కూడా



ఉండదు అన్నారు. రాష్ట్రానికి ఉన్న అప్పుల భారం తగ్గుతుంది అన్నారు. మావిగనుకు 20వేల కోట్లతో అభివృద్ధిజరుగుతుందని, అనేక పరిశ్రమలు వస్తాయని, దాదాపు 40 లక్షల జనాభా కలిగిన రాజధానిగా ఏర్పాటు అవుతుందని, మౌలిక వసతులు కల్పనకు సులభతరం అవుతుందని, మచిలీపట్నం పోర్టు, మచిలీపట్నం నుంచి విజయవాడ, విజయవాడ నుంచి గుంటూరు నేషనల్ హైవే ప్రాంతం, కృష్ణానది ప్రాంతం రాజధానికి వెన్నుముక లాంటివి అన్నారు. ఈ ప్రాంతాల్లో హైవే వెంబడి ఎన్నో పరిశ్రమలు రావటానికి అవకాశం ఉందని, రైతులు భూములకు వారి యొక్క తలరాతలు మారుతాయి అని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని, ఎన్నో ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని జగన్మోహన్ రెడ్డి మావిగన్ ను సూచించారని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా మహిళా అధ్యక్షురాలు సేలం భారతి, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు ఆయన భాగ్యలక్ష్మి, రాష్ట్ర మహిళా సెక్రటరీ పేరం త్రివేణి రెడ్డి, స్టేట్ మహిళా విభాగం సమాచార విభాగం అధ్యక్షురాలు సంపత్తి విజిత, మహిళ విభాగం జాయింట్ సెక్రెటరీ కందుకూరి జ్యోతి, జాయింట్ సెక్రెటరీ మునుపురి హారీష్య, గుంటూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు బూరెల్లా నాంచారమ్మ, బాపట్ల జిల్లా మహిళా అధ్యక్షురాలు అశ్విని రెడ్డి, గన్నవరం అన్నవరపు ఎలిజిబెత్ రాణి, చీరాల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మద్దులూరి సీతామహాలక్ష్మి, పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు పమిడిమల గీత వసంతి, జూన్ 3 లో ఉన్న మహిళ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాలి నడకన అంతర్వేది స్వామికి ప్రత్యేక పూజలు...



**సఖినేటిపల్లి సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ 22**

డా బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంనకు రాజోలు నుండి కాలి నడకన యేరుబండ బృందం అంతర్వేది చేరుకొన్న పవన్ కల్యాణ్ అభిమానులు, చిన్న శాస్త్ర చికిచ్చ జరిగిన డిప్యూటీ సీఎం పవన్ త్వరగా కోలుకోవాలని ఆ లక్ష్మీ నరసింహ స్వామిలో ఉన్న హనుమంతునిని వేడుకొని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం, సుదర్శన హోమం, లక్ష్మీ దేవికి కుంకమ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ డైరెక్టర్ జి నరసింహారావు, ఎంపీపీ సత్యవాణి, సాయి, నాగభూషణం, ఎంపీటీసీ నాగరాజు, లక్ష్మణ్, నాగు, సాయి నరసింహ, రాజు, పికె, గద, వీర మహిళలు, అభిమానులు, తదితరులు పాల్గొనారు.

# జనగణన విధుల్లో పారదర్శకత ముఖ్యం


### మే 1 నుండి నెల రోజులు జనగణన -జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్

**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 22**



భారత దేశ భవిష్యత్తు, అభివృద్ధి ప్రణాళి కలకు పునాది గా నిలిచే జనగణన - 2027 విధులను అధికారులు, సిబ్బంది అత్యంత నిబద్ధత, పారదర్శకతతో మే1 నుండి నెల రోజుల పాటు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం ఈ మేరకు ఆయన ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు. జనగణన ప్రక్రియలో భాగంగా ప్రస్తుతం స్వీయ గణన ప్రక్రియ కొనసాగుతుందని, మే నెలలో నిర్వహించే డేటా సేకరణలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, క్షేత్రస్థాయిలో వాస్తవ గణాం కాలను సేకరించడంపై సిబ్బంది దృష్టి సారించాలని ఆయన సూచించారు. అభివృద్ధికి పునాదిగా నిలుస్తున్న జనగణన ద్వారా సేకరించే సమాచారం ప్రభుత్వ విధానాల రూపకల్పనకు, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలుకు, వనరుల పంపిణీకి కీలకమని జిల్లా కలెక్ట ర్ పేర్కొన్నారు. జనగణన 2027లో భాగంగా తొలి దశ హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్ పై ఎన్యూమ రేటర్లు, సూపర్వైజర్లు పూర్తి అవగాహనతో నిర్వహించాలని స్పష్టం చేశారు.ఈసారి జనగ ణన ప్రక్రియ పూర్తిస్థాయిలో డిజిటల్ విధానంలో నిర్వహించ బడుతుందని ఆయన తెలిపారు. మొబైల్ యాప్‌లు,ఆన్లైన్ మాడ్యూళ్ల వినియోగంపై సిబ్బంది పట్టు సాధించాలన్నారు.డేటా ఎంట్రీ సమయంలో సాంకేతిక లోపాలు తలెత్తకుండా జాగ్రత్త వహించాలన్నారు.శిక్షణా కార్యక్ర మాల్లో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని, బాధ్యతారా హిత్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతి అధికారి, సిబ్బంది తమ బాధ్యతను దేశ సేవగా భావించి,ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలన్నారు. క్షేత్రస్థాయిలో సేకరించే ప్రతీది అత్యంత విలువైనదన్నారు.

## బస్టాప్‌లలో బస్సులు ఆగకపోవడంపై ఎమ్మెల్యే సీరియస్.



**గన్నవరం:( సిటిజన్ టైమ్స్): ఏప్రిల్:22**

గన్నవరం శాంతి థియేటర్ సమీపంలో బస్సు షెల్టర్ లేకపోవడం, అలాగే బస్సులు నిర్దిష్ట బస్టాప్‌లలో ఆగకపోవడం వల్ల ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తక్షణమే స్పందించారు. ఇటీవల వచ్చిన వార్త కథనాలను పరిగణనలోకి తీసుకున్న ఆయన, అన్ని బస్టాప్‌లలో బస్సులు తప్పనిసరిగా ఆగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గన్నవరం డిపో మేనేజర్ శివాజీ ప్రతిరోజు డ్రైవర్లు, కండక్టర్లకు గేట్ మీటింగ్‌లు నిర్వహిస్తూ ప్రతి బస్టాప్‌లో బస్సులు ఆపి ప్రయాణికులను ఎక్కించుకోవాలని, వారు కోరిన స్టాప్‌లలో దింపాలని, ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ఫిర్యాదులు వచ్చిన డ్రైవర్లు, కండక్టర్లను ప్రత్యేక శిక్షణకు పంపిస్తూ, అవసరమైతే వ్యక్తిగతంగా పిలిచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ప్రతిరోజు రూట్లలో పర్యటిస్తూ అన్ని స్టేజీలలో బస్సులు ఆగేలా పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు డిపో మేనేజర్ శివాజీ వెల్లడించారు. ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

## హిందూ సేవా సంఘం ఆధ్వర్యంలో పాదచారులకు మజ్జిగ పంపిణీ

**కాకినాడ జిల్లా పిఠాపురం ఏప్రిల్ 22 సిటిజన్ టైమ్స్**

పిఠాపురం వేసవి కాలం పెరుగుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని శ్రీరామ హిందూ ఆధ్యాత్మిక సమాజ సేవా సంఘం తరపున పిఠాపురం మాధవస్వామి కోనేరు ఆర్చి వద్ద సేవా సంఘం సభ్యులు మరియు దాతల సహకారంతో పాదచారులకు ఆటో ప్రయాణికులకు సుమారు 3 వేల మందికి మజ్జిగ పంపిణీ చేశారు.సంఘం తరపున మొదటి సారి ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగిందని సేవా సంఘం అధ్యక్షులు విజయ జనార్ధనాచార్యులు తెలిపారు.శ్రీ కుంతి మాధవస్వామి దేవాలయాల గ్రూపు ఈవో ధనలక్ష్మి చేతులమీదుగా కార్యక్రమం ప్రారంభించగా సేవా సమితి ఉపాధ్యక్షులు అప్పలరాజు ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి శ్రీరామ్ మోహన్ గణేష్ సుబ్రహ్మణ్యం, వీరబాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.



## బడి పిలుస్తోందిలో అక్షరాభ్యాస మహోత్సవములు-ఎంఈఓలు..



**సఖినేటిపల్లి సిటిజన్ టైమ్స్, ఏప్రిల్ 22**

అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలంలోని అప్పనరాముని లంక రావూరి వారి మెరక ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యా శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ పటిష్టంగా ఏర్పాటు చేసిన బడి పిలుస్తోందిలో అక్షరాభ్యాస మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. కొత్తగా పాఠశాలలో చేరిన చిన్నారులకు మండల విద్యాశాఖ అధికారులు డి. కిషోర్ కుమార్, ఎం. వేంకటేశ్వర రావు తమ చేతుల మీదుగా అక్షర క్రతువును నిర్వహించి విద్యాభ్యాసాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు ఈ అక్షరాభ్యాసమే తొలి అడుగు అని తెలియజేశారు. అత్యధిక అడ్మిషన్లతో ఆదర్శం ఈ విద్యా సంవత్సరం మండల వ్యాప్తంగా ఈ పాఠశాలలోనే అత్యధికంగా 11 మంది విద్యార్థులు ఒకటో తరగతిలో చేరడం విశేషమని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పి. భైరవ మూర్తి, సహాయ ఉపాధ్యాయులు ఎల్. శ్రీనివాస రావు తెలిపారు. ఉపాధ్యాయుల నిరంతర కృషి, గ్రామస్తుల సహకారంతో ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యా కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## అయినవిల్లి విఘ్నేశ్వరునికి విరాళాలు





**అయినవిల్లి సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 22**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలం అయినవిల్లి గ్రామం శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం. పి.గన్నవరం మండలం మానేపల్లి గ్రామ నివాసి బుసర్ల దుర్గావతి కుటుంబ సమేతంగా అయినవిల్లి, శ్రీ విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించి, శ్రీ విఘ్నేశ్వర అన్నప్రసాద ట్రస్ట్ నకు విరాళంగా రూ.60,003/- లు సమర్పించినారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి శేష వస్త్రములతో సత్కరించి శ్రీ స్వామివారి చిత్రపటం అందజేశారు. అదేవిధంగా కాకినాడ జిల్లా పేపకాయల సత్య కృష్ణ కుటుంబ సమేతంగా శ్రీ అయినవిల్లి విగ్నేశ్వర స్వామిని దర్శించి శ్రీ విఘ్నేశ్వరానంద ప్రసాద్ ట్రస్ట్ కు 30 వేల రూపాయలు విరాళంగా సమర్పించారు. చెందిన వీరిని ఆలయ కార్యనిర్వాహణాధికారి అభినందించారు.

## పిఎంశ్రీ బాదం మాధవరావు పాఠశాల నందు వృత్తి విద్యకు ప్రోత్సహం




**కాకినాడ జిల్లా పిఠాపురం ఏప్రిల్ 22 సిటిజన్ టైమ్స్**

పిఠాపురం ప్రభుత్వ పాఠశాలల్లో పిఎం స్కూల్ లో అనేక సదుపాయాలతో పాటు వృత్తి విద్యా కోర్సులకు కూడా మంచి ప్రోత్సాహం ఉంది.వృత్తి విద్య కోర్స్ లో భాగంగా బాదం మాధవరావు ప్రభుత్వం బాలికొన్నత పాఠశాల, జగ్గయ్యచెరువు, పిఠాపురం యందు అప్పారెల్, మేడ్ అప్స్ ,బ్యూటీ,వెల్నెస్, వొకేషనల్ కోర్స్ లో భాగంగా ఇంటర్న్షిప్ కార్యక్రమం నందు 10 రోజులు,80 గంటలు పాటు వృత్తి విద్యా నందు శిక్షణ పొందిన విద్యార్థులకు 2వేల రూపాయలు విలువ గల ఇంటర్న్షిప్ టూల్ కిట్స్ ను ప్రధానోపాధ్యాలు జి.శ్యామ్ బాబు ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా జిల్లా జీసిడిఒ అధికారి పి.ఉమామహేశ్వరి, జిల్లా కోఆర్డినేటర్ సయ్యద్ విద్యార్దులకు ఇంటర్న్షిప్ టూల్ కిట్స్, సర్టిఫికెట్స్, టీషర్ట్స్ విద్యార్థులకు అందచేశారు.విద్యార్థులు చదువుతో పాటుగా వృత్తి విద్య కు ప్రాధాన్యత ఇస్తూ వారి నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని అధికారులుప్రోత్సహించారు.ఇందులో పాల్గొన విద్యార్థుల శుభాకాంక్షలు తెలియాజేశారు.ఈ కార్యక్రమంలో వొకేషనల్ ఉపాధ్యాయులు డి.వి.ఎల్.ప్రియాంక, ఎ.విమల కుమారి, కళాశాల పీ.జి.టి జి.ఎ ఎల్.ఎస్.దేవి, లీలా, పద్మావతి విద్యార్థులకు తదితరులు పాల్గొన్నారు.

# కిమ్స్ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా రెండో రోజు బ్రహ్మోత్సవాలు





**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 22**

కిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణంలో గల శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో మూడు రోజుల పాటు జరుగుచున్న ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవములలో భాగంగా రెండవ రోజు అనగా 22వ తేదీ బుధవారం ఉదయం 5 గంటల నుండి అర్చన, లక్ష్మి హోమం, నీరాజనం మరియు మంత్రపుష్పం, తదుపరి 8 గంటలకు స్త్రీలచే సామూహిక కుంకుమ పూజ కార్యక్రమాలు జరిగాయి.సుమారు 100 మంది మహిళలు ఈ కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంత్రం 6 గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా జరిగింది. షుమారు వెయ్యి మంది భక్తులు, పలువురు రాజకీయ నాయకులు, పుర ప్రముఖులు స్వామి వారి కల్యాణాన్ని తిలకించి తరించారు. తదుపరి తీర్ధ ప్రసాద వితరణ జరిగింది. మూడవ రోజు 23 వ తేదీ గురువారం ఉదయం సుదర్శన హోమమం, పూర్ణాహుతి, చక్ర స్నానం తదితర కార్యక్రమాలు జరుగును. మధ్యాహ్నం 3 గంటలకు స్వామి వారి గ్రామోత్సవం జరుగును. సాయంత్రం 5 గంటలకు పర్యంక శయనోత్సవం, ఆశీర్వచనం, పండిత సత్కారం, నీరాజనం, మంత్రపుష్పం,తీర్థ ప్రసాద వితరణజరుగును. ఈ కార్యక్రమాలకు అందరూ ఆహ్వానితులే అని, అమలాపురం పరిసర ప్రాంతముల భక్త మహాశయులందరూ ఈ బ్రహ్మోత్సవాలలో పాల్గొని, శ్రీ స్వామి వారి సేవలో తరించవలసినదిగా కిమ్స్ ఛైర్మన్ కె.వి.వి.సత్యనారాయణ రాజు (చైతన్య రాజు) తెలియజేసారు.

# శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవు



## ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ హెచ్చరిక

**విజయనగరం, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :22**

సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ ఐపీఎస్ హెచ్చరించారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఎస్పీ మాట్లాడుతూ, మతాలు, కులాలు, రాజకీయ పార్టీల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, వ్యక్తిత్వ హననానికి దారితీసే వ్యాఖ్యలు ఏ రూపంలోనైనా ఉపేక్షించబోమన్నారు. వాస్తవాలను వక్రీకరించి సోషల్ మీడియాలో ప్రచారం చేయడం వల్ల సమాజంలో ఉద్రిక్తతలు పెరిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. సోషల్ మీడియా కార్యకలాపాలపై నిఘా పెట్టేందుకు ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బృందం ఒక ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో సబ్ఇన్స్పెక్టర్‌తో పాటు సాంకేతిక నైపుణ్యం కలిగిన సిబ్బందితో పనిచేస్తుందని వివరించారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి అనుచిత పోస్టులు పెట్టే వ్యక్తులను గుర్తించి, వారికి నోటీసులు జారీ చేసి, అవసరమైతే వారి మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ట్విట్టర్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, వాట్సాప్, టెలిగ్రామ్, లింక్డ్‌ఇన్ వంటి సోషల్ మీడియా వేదికలను ఉపయోగించే సమయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రజలకు సూచించారు. ఇతరుల మత, కుల, వ్యక్తిగత భావాలను దెబ్బతీసే విధంగా పోస్టులు చేయరాదని హెచ్చరించారు. యువత ఫేక్ అకౌంట్లు సృష్టించి అనుచిత పోస్టులు చేయడం ద్వారా చట్టాన్ని అతిక్రమించడమే కాకుండా తమ సమయాన్ని వృథా చేసుకుంటున్నారని ఎస్పీ ఆందోళన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాను సానుకూల దృక్పథంతో ఉపయోగించి అవగాహన పెంపొందించుకోవాలని, లక్ష్య సాధనలో దోహదపడేలా వినియోగించుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టేవారిపై మాత్రమే కాకుండా, అలాంటి కార్యకలాపాలను ప్రోత్సహించే వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ స్పష్టం చేశారు.

# పాడా డైరెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్

**కాకినాడ జిల్లా పిఠాపురం ఏప్రిల్ 22 సిటిజన్ టైమ్స్**

పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ పాడా డైరెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శివరాం ప్రసాద్ ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు జగదీష్ మరియు జనసేన నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి, హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.గంగానగరం ప్రాంత సమస్యలపై వినతి పత్రం అందజేత:అనంతరం పిఠాపురం నియోజకవర్గంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పలు సమస్యల పరిష్కారం కోరుతూ పడా డైరెక్టర్‌కు పెంకే జగదీష్ వినతి పత్రం సమర్పించారు. ముఖ్యంగా పిఠాపురం మండలం విరవాడ గ్రామం మరియు పిఠాపురం పట్టణ మధ్యలో ఉన్న గంగానగరం ప్రాంతంలో శెట్టిబలిజ కమ్యూనిటీ ప్రజలు గత 60 ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆయనకు వివరించారు. దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలు కనీస అవసరాల కోసం, ఇతర మౌలిక సదుపాయాల కోసం ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు. వారంలోపు పరిష్కరిస్తామని హామీ డైరెక్టర్ పెంకే జగదీష్ విన్నపంపై సానుకూలంగా స్పందించిన పడా డైరెక్టర్ శివరాం ప్రసాద్ గ మాట్లాడుతూ వచ్చే వారం రోజుల్లో స్వయంగా ఆ ప్రాంతాన్ని సందర్శించి, క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.



ప్రభుత్వ నిబంధనల ప్రకారం సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ నక్క నారాయణమూర్తి,పెంకే సతీష్, విరవాడ జనసేన కమిటీ గ్రామ ప్రెసిడెంట్ కూరాకుల వీరబాబు, బొజ్జ రాంప్రసాద్,మైనం నాగేశ్వరరావు, మైనం స్వామి,శెట్టిబలిజ సోదరులు, జనసేన పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీకి అమృత్ 2.0 పథకం కింద 48 కోట్ల వ్యయంతో త్రాగునీటి వసతి



**చింతలపూడి:( సిటిజన్ టైమ్స్): ఏప్రిల్ :22**

48 కోట్ల రూపాయల వ్యయంతో చింతలపూడి నగర పంచాయతీ పరిధిలో నివాసిత ప్రాంతాలకు అమృత్ 2.0 పథకం కింద త్రాగునీటి సదుపాయం కల్పించడానికి చర్యలు చేపట్టామని చింతలపూడి శాసనసభ్యులు సొంగ.రోషన్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఆయన మున్సిపల్ శాఖ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ శ్రీ ప్రభాకర్ రెడ్డి ఆ శాఖ చీఫ్ ఇంజనీర్ సుధాకర్ మరియు రాజమండ్రి సూపరింటెండెంట్ ఇంజనీర్ రత్నాకర్ రెడ్డి లతో తన ఛాంబర్ లో సమావేశం అయ్యారు. రాష్ట్రస్థాయి ఇంజనీర్ల బృందం క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం శాసనసభ్యులను కలిసి పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రజలకు త్వరితగతిన సురక్షితమైన నీటి సరఫరా కోసం అమృత్ ప్రాజెక్టు పనులను చేపట్టాలని కోరారు. చింతలపూడి పట్టణంలో ప్రజలకు ఇబ్బందులు తలేత్తకుండా ప్రణాళిక బద్ధంగా అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా జరిగెవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వీరి వెంట చింతలపూడి నగర పంచాయతీ కమిషనర్ రాంబాబు, మున్సిపల్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## శ్రీ ముత్యాలమ్మ తల్లి తీర్థ మహోత్సవంలో పాల్గొన్న ఎంపీ హరీష్ మాధుర్



**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 22**

రోళ్లపాలెం చిందాడగరువు కొంకాపల్లి గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ తల్లి తీర్థ మహోత్సవ కార్యక్రమానికి చిందాడగరువు ఎంపీటీసీ సభ్యులు మోటూరి కనకదుర్గ వెంకటేశ్వరరావు దంపతులు ఏర్పాటు చేసిన పులిహోర, ప్రసాదం, వాటర్ ప్యాకెట్లు, అమ్మవారిని దర్శించుకునే వేలాది మంది భక్తులకు పులిహోర ప్రసాదం పెంచి పెట్టే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్,టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లం రాజు,చిక్కాల గణేష్, కమిటీ సభ్యులు మట్టా సాయిరామారావు , తిరునాధం మురళి, దాసం కాసు బాబు, సురేష్,రంకి రెడ్డి బుజ్జి , రంకీరెడ్డి అబ్బులు,జనసేన నాయకులు పాల్గొన్నారు .గత 5 సంవత్సరముల నుండి ప్రతి ముత్యాలమ్మ అమ్మవారి తీర్థానికి పులిహోర ప్రసాదం పంచి పెడుతున్న మోటూరి దంపతులను కమిటీ వారు ఆలయ ప్రాంగణంలో సాలువ కప్పి పూలదండలు వేసి బొకే ఇచ్చి మోటూరి దంపతులను ఘనంగా సత్కరించారు.

## ఖర్గే మాటలకు కాంగ్రెస్ పార్టీ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్..



**సఖినేటిపల్లి సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ 22**

అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అంతర్వేది దేవస్థానం గ్రామంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పోతురాజు సురేష్ కార్యాలయంలో బుధవారం జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మాలే శ్రీనివాస్ నగేష్ విలేకరులతో సమావేశం అయినారు. నరేంద్ర మోదీ పై జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే చేసిన "టెర్రరిస్ట్" వ్యాఖ్యలను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. దేశ ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రధానిపై ఇలాంటి అసభ్య, బాధ్యతా రహిత వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ నాయకత్వం దిగజారుడు వ్యాఖ్యలని నగేష్ ఆగ్రహం వ్యక్తపరిచారు. ప్రధాని మోదీ దేశ భద్రత, అభివృద్ధి, పరిపాలనలో బలమైన నాయకత్వం చూపిస్తున్న తరుణంలో, ఇలాంటి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీకి ప్రజల మధ్య ఉన్న విశ్వసనీయతను మరింత దెబ్బ తీస్తాయని అన్నారు. ఖర్గే వ్యాఖ్యలు కేవలం ప్రధాని నీ మాత్రమే కాదు, దేశ ప్రజాస్వామ్య విలువలను కూడా అవమానించే విధంగా ఉన్నాయి. తర్వాత ఆయన వివరణ ఇచ్చినా, ఈ రకమైన భాషను ఉపయోగించడం కాంగ్రెస్ పార్టీ మానసిక స్థితిని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. టెర్రరిజాన్ని దేశంలో చిటికెన వేళ్ళతో పికిలించిన ఘనత మోడీకే దక్కుతుందని గర్విస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మండల బిజెపి అధ్యక్షులు పోతురాజు సురేష్, ఉపాధ్యక్షులు ఉద్దరాజు రామకృష్ణంరాజు, ప్రధాన కార్యదర్శి పోతురాజు నాగరాజు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కృషి

## అవంతి ఫౌండేషన్ చైర్మన్ అల్లూరి ఇంద్ర కుమార్

**అల్లవరం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 22**

అవంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామాలలో అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషిచేస్తుందని అవంతి మేనేజింగ్ డైరెక్టర్ అవంతి ఫౌండేషన్ చైర్మన్ అల్లూరి ఇంద్రకుమార్ అన్నారు.అల్లవరం మండలం గోడిలంక మాజీ సర్పంచ్ రుద్రరాజు పవిత్ర లక్ష్మిపతి రాజు పంచాయతీ కార్యదర్శి వై.ఎమ్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోలార్ లైట్ల ప్రారభోత్సవ కార్యక్రమం పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధులుగా అవంతి మేనేజింగ్ డైరెక్టర్ అవంతి ఫౌండేషన్ చైర్మన్ అల్లూరి ఇంద్రకుమార్,రుద్రరాజు గోపాల కృష్ణరాజు (గోపిరాజు) లు పాల్గొని సోలార్ లైట్లను ప్రారంభించారు. చైర్మన్ ఇంద్రకుమార్ మాట్లాడుతూ గోడిలంక గ్రామంలో రూ. 12 లక్షలతో 54 సోలార్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రామాలలో మౌళిక సదుపాయాలు కల్పనలో అవంతి ఫౌండేషన్ ముందుంటుందని అన్నారు. అనంతరం ఇంద్రకుమార్,



ఆర్.వి. ఎస్ ఎన్ రాజు, రుద్రరాజు బాబులను లక్ష్మిపతి రాజు, వేగిరాజు శ్రీనురాజు పుష్పగుచ్చాలు, వెంకటేశ్వర స్వామి చిత్రపటాలను అందజేసి దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు. గోడిలంక గ్రామం అభివృద్ధికి కృషిచేసిన మాజీ సర్పంచ్ రుద్రరాజు పవిత్ర లక్ష్మిపతి రాజుకు



గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.వి.ఎస్ ఎన్ రాజు,రుద్రరాజు బాబు, రుద్రరాజు సురేష్ రాజు, రుద్రరాజు దత్తుడు రాజు, , నాతి శ్రీనివాసరావు,వాసర్ల బాబురావు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోసం జనసేన నాయకురాలు ప్రత్యేక పూజలు



**నూజివీడు:( సిటిజన్ టైమ్స్ ): ఏప్రిల్ :22**

ఏలూరు జిల్లా జనసేన పార్టీ నూజివీడు నియోజకవర్గ సమన్వయకర్త బర్మా ఫణి బాబు సూచనల మేరకు,ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి మరియు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని జనసేన పార్టీ వీర మహిళలు ప్రత్యేక పూజా ఘనంగా నిర్వహించారు. విజయవాడ,ఇంద్రకీలాద్రిపై, కొండ దిగువ భాగం నుండి కొండపై వరకు నూజివీడు నియోజకవర్గ ధార్మిక మండలి నీట్ల ఉమామహేశ్వరి, తిరుపతమ్మ , ఉమా, సుకన్య, మోకాళ్లపై నడుచుకుంటూ భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మెట్ల పూజ నిర్వహించి, పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇదే సందర్భంగా,ఇంద్రకీలాద్రిపై ట్రస్ట్ బోర్డ్ సభ్యురాలు పద్మావతి అజయ్ వర్మ ఠాకూర్, ఆధ్వర్యంలో ప్రత్యేక అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది.

## ముఖ్యమంత్రిని కలసిన చెరుకూరి...



**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 22**

టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెరుకూరి సాయిరాం బుధవారం సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలసి కృతజ్ఞతలు తెలిపారు. తనకు కార్యనిర్వాహక కార్యదర్శి గా చోటు కల్పించినందుకు మరింత కష్ట పడి పని చేస్తానని చెరుకూరి అన్నారు. గురువారం అంబాజీపేట మండలం ముక్కామల నుంచి ఊరేగింపుగా స్వగ్రామం అమలాపురం వస్తున్నట్లు ఆయన మిత్రులకు తెలిపారు.

## డ్రైన్ పూడిక తీత కు అడ్డంగా ఉన్న బల్లలు తొలగించుకోవాలి

### నగర పంచాయతీ కమిషనర్ రవి వర్మ

**ముమ్మిడివరం సిటిజన్ టైం ఏప్రిల్ 22**

నగర పంచాయతి పరిధిలో రాబోవు వర్షాకాలము దృష్ట్యా ప్రతీ సంవత్సరం వలే డ్రైన్ లలో పూడికతీసే ప్రక్రియ చేపట్టడం జరిగింది. పనిని నగర పంచాయతి కమిషనర్ పి.రవివర్మ తనిఖీ చేస్తూ అన్ని డ్రైన్ల పై బల్లలను తొగించుకోవాలని లేకపోతే మేమే తొలగిస్తామని డ్రైన్ల వెంబడి ఉన్న షాపుల వారు పూర్తిగా సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎ.ఇ. కె.శ్రీనివాస్, పాల్గొన్నారు. ఇంచార్జ్ జి.రాజీవ్ గాంది, సచివాలయ శానిటేషన్ సెక్రటరి లు పాల్గొన్నారు.



## రంగారెడ్డి జిల్లా ఆసుపత్రిలో విజిలెన్స్ మెరుపు తనిఖీలు

### వైద్యుల నిర్లక్ష్యం బట్టబయలు

**-తనిఖీలకు వచ్చిన విజిలెన్స్ బృందాన్ని కొందరు వైద్యులు అడ్డుకోవడం కలకలం రేపింది.**

**తమ కార్యాలయాల్లోకి రావద్దంటూ అధికారులతో వాగ్వాదానికి దిగారు.**

**శేరిలింగంపల్లి, సిటీజన్ టైమ్స్, ఏప్రిల్ 22**

శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ లోని రంగారెడ్డి జిల్లా ఆసుపత్రిలో బుధవారం విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది తీరుపై అనేక ఫిర్యాదులు రావడంతో 10 మంది సభ్యులతో కూడిన బృందం రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించింది. తనిఖీల్లో వెలుగుచూసిన కీలక అంశాలు.. విధుల్లో ఉండాల్సిన సమయంలో కొందరు వైద్యులు ఆసుపత్రికి రాకుండా ప్రైవేట్ ప్రాక్టీస్ చేసుకుంటున్నట్లు అధికారులు గుర్తించారు. బయోమెట్రిక్, అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించగా ఈ అక్రమాలు బయటపడ్డాయి. ఆసుపత్రిలో ఉచితంగా ల్యాబ్ పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా, యంత్రాలు పనిచేయడం లేదనే సాకుతో రోగులను ప్రైవేట్ ల్యాబ్‌లకు పంపిస్తున్నట్లు తనిఖీల్లో తేలింది. ప్రభుత్వ సరఫరా చేసే ఉచిత మందులు ఉన్నప్పటికీ, వైద్యులు కావాలనే బయటి మెడికల్ షాపులకు మందులు రాస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు. వార్డుల్లో అపరిశుభ్రత, క్యాంటీన్ లో ఆహార నాణ్యత లోపాలను అధికారులు గుర్తించారు. రోగుల నుంచి సిబ్బంది



ఎవరైనా డబ్బులు వసూలు చేస్తున్నారా అని నేరుగా అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆసుపత్రిలోని పలు కీలక రికార్డులను స్వాధీనం చేసుకున్న విజిలెన్స్ అధికారులు, బాధ్యులపై చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించనున్నారని సమాచారం.

## కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సౌజన్యంతో అదనపు తరగతి గదుల నిర్మాణం

### - ప్రారంభించిన కాకినాడ పట్టణం ఎమ్మెల్యే కొండబాబు..

**కాకినాడ సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 22**

స్థానిక గుడరాగుంటలోని మదర్ థెరిసా మున్సిపల్ హైస్కూల్‌లో కాకినాడ కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సి.ఎస్.ఆర్ నిధులతో రూ.82 లక్షలతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను బుధవారం స్థానిక ఎమ్మెల్యే కొండబాబు ఘనంగా ప్రారంభించారు. పాఠశాలలో గదుల కొరతను గమనించిన ఉపాధ్యాయులు, ఎమ్మెల్యే కోరిక మేరకు కోరమాండల్ సంస్థ కేవలం 5 నెలల వ్యవధిలోనే ఈ ఆధునిక భవనాన్ని నిర్మించడం అభినందనియం ఎమ్మెల్యే తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ఆశయమని ఆయన పేర్కొన్నారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆశయాల మేరకు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు.పాఠశాల అభివృద్ధికి సహకరించిన కోరమాండల్ యాజమాన్యానికి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ నూతన భవనం ద్వారా సుమారు 160 మంది విద్యార్థులకు మెరుగైన వసతులతో కూడిన విద్య అందుతుందని, తద్వారా 160 కుటుంబాలకు మేలు జరుగుతుందని కోరమాండల్ యూనిట్ హెడ్ కె. జగన్నాథం తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో సైన్స్ ప్రాజెక్టును ప్రదర్శించి, జపాన్ వెళ్లనున్న పాఠశాల విద్యార్థిని గోట్టి



ముక్కల అనుష్కను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కోరమాండల్ లేడీస్ క్లబ్ సెక్రటరీ గౌరి జగన్నాథం అనుష్కకు రూ. 10వేలు నగదు బహుమతిని అందజేశారు. ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ పొందిన 12 మంది విద్యార్థులను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో కోరమాండల్ అధికారులు జగన్నాథం, పద్మనాభం, వంశీకృష్ణ, మురళీకృష్ణ, యశోదకృష్ణ, పీఆర్ఓ రవి కుమార్,సతీష్,రవి, సత్యనారాయణ, సుబ్బారావు, కె. భాను, తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్విరాన్మెంట్ ప్రోగ్రాం



**అల్లవరం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 22**

ఓడలరేవు బివిసి ఇంజనీరింగ్ కళాశాలలో భారత్ ఎన్విరాన్మెంటల్ ప్రోగ్రాం నిర్వహణ భారత్ సస్టైనబిలిటీ క్యాంపస్ మిషన్ 20 26లో భాగంగా ఈరోజు బివిసి ఇంజనీరింగ్ కళాశాల ఓడలరేవులో భారత్ ఎన్విరాన్మెంటల్ ప్రోగ్రాం నిర్వహించారు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జివి ఎన్ ఎస్ ఆర్ రత్నాకర్ రావుక్యాంపస్లో మొక్కలను నాటడం ప్రారంభించారు. అనంతరం ప్రొఫెసర్ ఈఎస్వి సుబ్రహ్మణ్యం కో నసీమ ప్రాంతంలోని వివిధ హై స్కూల్ విద్యార్థులను ఉద్దేశించి మొక్కలు,అడవుల ఉపయోగాలను గురించి వివరించారు అడవులు అనేక వన్యప్రాణులకు పక్షుల కుఆవాస కేంద్రాలు .ఇవి పర్యావరణ సమతుల్యతను కాపాడతాయి చల్లని ప్రశాంత వాతావరణం అందిస్తాయి.అనేక ఆహార పదార్థాలను మందులను సుగంధ ద్రవ్యాలను అందివ్వడమే కాక భూతాపమును తగ్గించడం ఆమ్ల వర్షాలను ,ఇసుక కొట్టుకుపోవడం,వాతావరణ కాలుష్యమును నిరోధించడంతోపాటు సకాలంలో వర్షాలు పడేటట్లు చేయడంతో పాటు జాతీయ ఆదాయమును సమకూర్చడంలో ప్రముఖ పాత్రను వహిస్తాయి కాబట్టి ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడం, పరిరక్షించడం ద్వారా భూమిని కాపాడుకోవాలని సూచించారు. కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ యేసు ప్రసాద్,వివిధ శాఖాధిపతులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించిన కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్



**కొత్తపేట సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 22**

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ గారికి ఇటీవల జరిగిన శస్త్ర చికిత్స నుండి త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాక్షేత్రంలో తిరిగి మళ్ళీ అడుగుపెట్టాలని కోరుకుంటూ బుధవారం నాడు ప్రముఖ పుణ్యక్షేత్రం కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్,ఏడు ప్రదక్షణలు చేసి, 111 టెంకాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ పేరు మీద హోమం నిర్వహించి,ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు వీరమహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీడీవో మిల్టన్ ఆధ్వర్యంలో కోఆర్డినేషన్ సమావేశం



**మలికిపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 22**

మండల లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పనులు ప్రతిపాదించుటకు శాసనసభ్యులు రాజోలు వారి సూచనలు మేరకు మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిడిఓ మిల్టన్ అధ్యక్షతన మండలంలోని సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ లు, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించడం జరిగినది.ఈ సమావేశానికి పంచాయతీ రాజ్ ఉప కార్యనిర్వాహక ఇంజనీరు కె.వి.కృష్ణం రాజు విచ్చేసి రోడ్ల ప్రతిపపాదనలు చేసేవిషయంలో పాటించవలసిన విధి విధానాలు వివరించారు. మండల ఇంజనీరింగ్ అధికారి పంచాయితీ సెక్రటరీ లకు అవసరమగు సాంకేతిక సలహాలు ఇవ్వాలని సూచించారు. ప్రతిపాదించిన రోడ్లుకు గ్రామ పంచాయతీతీర్మానము జతపరచి 2 రోజుల్లో సమర్పించాలని సెక్రటరీలకు తెలియచేసారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ జి.మిల్టన్, పి.ఆర్ డి.ఈ, కె .వి. కృష్ణం రాజు,మండల ఇంజనీరింగ్ అధికారి ఎం.వి.ఎన్.పి.రవికుమార్, సెక్రటరీలు,ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## తుని ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ

### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్





**కాకినాడ సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 22**

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ బుధవారం తుని ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఓపి రిజిస్ట్రేషన్, అత్యవసర విభాగం, ఈఎన్టీ, డెంటల్, జనరల్ మెడిసిన్, కుటుంబ నియంత్రణ, ఫార్మసిస్, ప్రసూతి శిశు విభాగం, లేబరేటరీ, స్త్రీ, పురుషులు వార్డులను పరిశీలించి వైద్యాధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన ప్రజలతో మాట్లాడి ఆస్పత్రి ద్వారా అందుకున్న వైద్య సేవలు, సదుపాయాల వివరాలు ఆరా తీశారు. గర్భిణీ స్త్రీలతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తుని ఏరియా ఆసుపత్రి ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు.ఆసుపత్రి కారణంతో పాటు వార్డులను, మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు.ఆసుపత్రికి వచ్చే ప్రజలతో ఆస్పత్రి సిబ్బంది హుందాగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. అన్నపూర్ణ ఇతర వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డిని కలిసిన వైఎస్ఆర్సిపి నాయకులు



**గిద్దలూరు, సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 22**

బెస్తవారిపేట జంక్షన్ లో వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల మాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వారితో ప్రవీణ్ కుమార్ రెడ్డి చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు పూనూరు గురువారెడ్డి,బత్తుల శివ యాదవ్,కె.వెంకట్ రెడ్డి, జి.బాల గురువయ్య, నర్రా కాశిరెడ్డి,డాక్టర్ కిరణ్ కుమార్,శేఖర్ నాయుడు, సునీల్ కుమార్ మరియు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## నాదెండ్ల భాస్కరరావు గారి ఆత్మకు శాంతి చేకూరాలి

**గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి**





**గిద్దలూరు, సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 22**

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర రావు తుది శ్వాస విడిచారని తెలిసి చింతిస్తున్నాను. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. నాదెండ్ల భాస్కరరావు 70వ దశకం నుంచి ప్రజా జీవితంలో ఉన్నారు. న్యాయవాదిగా, రాజకీయవేత్తగా ఆయనకున్న పరిజ్ఞానం ఎంతో విలువైనది. విజయవాడ ఈస్ట్, వేమూరు నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేగా, ఖమ్మం నుంచి ఎంపీగా గెలిచి సేవలందించార ని ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. నాదెండ్ల భాస్కరరావు కుమారుడు మంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పితృ వియోగం బాధ నుంచి త్వరగా కోలుకోవాలని. మనోహర్ గారికి, ఇతర కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి ని అశోక్ రెడ్డి తెలియజేశారు.

## తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

**ప్రధానోపాధ్యాయురాలు జె భారతి**



**సి ఎస్ పురం, సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 22**

తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రధానోపాధ్యాయురాలు జె భారతి కోరారు మండలంలోని ఆనికాళ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్లు పెంచేందుకు బుధవారం ప్రత్యేక ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జె భారతి గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు పలు సంక్షేమ పథకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి చదువు మానేసిన పిల్లలు (డ్రాపౌట్స్) ఎవరైనా ఉన్నారా అని కొనుక్కోవడం జరిగింది ఈ సందర్భంగా తల్లిదండ్రులకు విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వ పాఠశాలలో లభించే సౌకర్యాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం వంటి అంశాలను వివరించారు. తమ పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు ముందుకు రావాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జె భారతి, ఉపాధ్యాయురాలు యన్.వి.ఎస్.వి అలేఖ్య, అంగన్వాడి కార్యకర్త షేక్ షహానాజ్ బేగం, ఆయా విజయలక్ష్మి పాల్గొన్నారు.

# పిల్లల బలాలు, బలహీనతలు గమనించాలి -సీడీపీఓ హేమలత భాస్కర్

**పుల్లల చెరువు, సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 22**

మండలంలోని అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారుల సమగ్రాభివృద్ధి, పాఠశాల విద్యకు ముందస్తు సిద్ధత కల్పించడమే లక్ష్యంగా నిర్వహించిన ప్రీ స్కూల్ సంసిద్ధత కార్యక్రమం ఎస్సీ--2 అంగన్వాడీ కేంద్రంలో సెక్టార్ సూపర్వైజర్ కె.వి. సుబ్బమ్మ, ఐటీసీ ప్రథమ్ జిల్లా సమన్వయకర్త ఎస్. వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించారు .పుల్లలచెరువు పరిధిలోని ఏడు అంగన్వాడీ కేంద్రాలకు చెందిన మూడు నుండి ఆరు సంవత్సరాల చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎర్రగొండపాలెం ప్రాజెక్టు సీడీపీఓ హేమలత భాస్కర్ మాట్లాడుతూ అంగన్వాడీ దశలోనే పిల్లలకు పాఠశాల విద్యపై ఆసక్తి కలిగించడం అత్యంత కీలకమని అన్నారు.స్కూల్ రెడీనెస్ మేళా ద్వారా చిన్నారుల్లో మౌలిక నైపుణ్యాలు పెంపొందించి, వారి విద్యాభ్యాసానికి బలమైన పునాది వేయవచ్చని ఆమె వివరించారు. మూడున్నర సంవత్సరాల వయస్సు నుంచే పిల్లల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టడం వల్ల భవిష్యత్తులో వారు మెరుగైన ఫలితాలు సాధించగలరని తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాళ్లు అందరినీ ఆకర్షించాయి.రిజిస్ట్రేషన్ స్టాల్ వద్ద తల్లులు తమ పిల్లలను నమోదు చేయించుకుని, అనంతరం శారీరక, సామాజిక, భాషా, మేధో, గణిత అభివృద్ధికి సంబంధించిన స్టాళ్లకు



తీసుకెళ్లి వివిధ కార్యకలాపాల్లో పాల్గొనిపించారు. ప్రతి స్టాల్ వద్ద నిపుణులు పిల్లల ప్రతిభను పరిశీలిస్తూ, వారి అభివృద్ధి స్థాయిని అంచనా వేశారు. ఈ ప్రక్రియ ద్వారా పిల్లల బలాలు, బలహీనతలు ఏవో తల్లిదండ్రులకు స్పష్టంగా అవగతమయ్యాయి.అలాగే, పిల్లలు వెనుకబడిన అంశాలలో పురోగతి సాధించేందుకు ఇంటి వద్ద తల్లులు చేయాల్సిన సులభమైన చర్యలను వివరించారు. పిల్లల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం కీలకమని, అంగన్వాడీ సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు కలసి పనిచేస్తేనే సమగ్రాభివృద్ధి సాధ్యమని నిపుణులు సూచించారు. తల్లుల్లో అవగాహన పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమం



చివరిలో అంగన్వాడీలో ప్రీ స్కూల్ విద్య పూర్తిచేసుకున్న చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా సీడీపీఓ హేమలత భాస్కర్, పుల్లలచెరువు ఎంఈఓ-2 ఇందిరా, ఐసిడిఎస్ సూపర్వైజర్ కె.వి. సుబ్బమ్మ, ఐటీసీ ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ ఎస్. వెంకట్రావు చేతుల మీదుగా చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేశారు. తలపై గ్రాడ్యుయేషన్ టోపీలు ధరించి ఆనందంగా పాల్గొన్న చిన్నారులు అందరి మన్ననలు పొందారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 ఇందిర ప్రసాద్, ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు వి. కోటేశ్వరరావు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు,తల్లులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులు జాయింట్ ఎల్పి నెంబర్ సమస్యను పరిష్కరించుకోవాలి -అమడసాని బాలకేశవరెడ్డి



**సి ఎస్ పురం, సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 22**

రెవెన్యూ పరిధిలో సెటిల్మెంట్ భూములు కలిగిన రైతులు తమ జాయింట్ ఎల్పి నెంబర్ల సమస్యను రెవిన్యూ అధికారులను కలిసి పరిష్క రించుకోవాలని గ్రామ టిడిపి అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి రైతులకు సూచించారు.మండలంలోని కోవిలంపాడు గ్రామ సచివాల యంలో బుధవారం పంచాయతీ కార్యదర్శి మనోజ్ కుమార్ సచివాలయ సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా గ్రామ టిడిపి అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా విఆర్ ఓ జాన్ లిపి ని కలిసి జాయింట్ ఎల్పి సమస్యను అడిగి తెలుసుకున్నారు ప్రస్తుతం సెటిల్మెంటు భూములు గల రైతులు స్వచ్ఛందంగా వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చని వీఆర్వో జాన్ లిపి తెలిపారు ఈ సందర్భంగా బాలకేశవరెడ్డి మాట్లాడుతూ ఎక్కువమంది రైతులు ఒకే సర్వే నెంబర్ లో ఉండడం తో పారదర్శకత కోసం రైతులకు భూమి హక్కుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ ఎల్పి నెంబర్ విభజనకు దరఖాస్తు చేసుకొనుటకు అవకాశం కల్పించిందని దరఖాస్తు చేసుకోవాలని రైతులకు సూచించారు. రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను వ్యవసాయ పనిముట్లను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమయానికి అందజేస్తుందని అన్నారు అదేవిధంగా అన్నదాత సుఖీభవ పథకం, పియం కిసాన్ పథకం ద్వారా ప్రతి రైతుకు పెట్టుబడుల సహాయంతో సంవత్సరానికి 20 వేల రూపాయలు అందించడం ద్వారా రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కొనియాడారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్ తుందని రైతుల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేస్తుందని తెలిపారు గ్రామ సచివాలయం నందు సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మనోజ్ కుమార్, వీఆర్వో జాన్ లిపి, మండల క్లస్టర్ ఇన్చార్జి షేక్ రజ్జాబ్ బాషా, నారాయణస్వామి దేవస్థానం మాజీ కమిటీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, మండల టిడిపి బిసి సెల్ ఉపాధ్యక్షులు చందలూరి కాశయ్య, డిజిటల్ అసిస్టెంట్ చిరంజీవి సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనగణన శిక్షణా కార్యక్రమంను పరిశీలించిన ఎంఈఓ జె ప్రసాదరావు

**సి ఎస్ పురం, సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 22**

మండల కేంద్రంలోని సి. ఎస్. పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన రెండవ రోజు జనగణన 2026- 2027 మూడవ బ్యాచ్ శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖాధికారి జె ప్రసాదరావు శిక్షణ కార్యక్రమం ప్రక్రియను పరిశీలించారు . ఈ సందర్భంగా ఇళ్ల జాబితా ట్రైనర్లు లక్కీపోగు అంతోని, గువ్వల రామకృష్ణ అందిస్తున్న శిక్షణ విధానం, సాంకేతిక అంశాలపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం శిక్షణలో పాల్గొంటున్న ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లతో నేరుగా మాట్లాడి వారి అవగాహన, ప్రాక్టికల్ పరిజ్ఞానాన్ని పరిశీలించారు. జనగణన ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలు, పరిష్కార మార్గాలపై కూడా చర్చించారు. శిక్షణ కార్యక్రమం పై సంతృప్తి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీకు కేటాయించిన గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని సూచించారు. జనగణన 2026-2027 పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడుతుండటం వల్ల డేటా సేకరణలో పారదర్శకత ఉంటుందని, స్వీయ గణన సదుపాయం ఈ నెల 30వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని, తదుపరి దశలో వచ్చే నెల 1 నుంచి 30 వరకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు నమోదు




చేయాలని తెలిపారు. ప్రజలతో మమేకమై ముందుగానే అవగాహన కల్పించడం ద్వారా గణన ప్రక్రియను వేగవంతం చేయవచ్చని సూచించారు. జనగణన దేశ అభివృద్ధికి కీలకమైన సమగ్ర గణాంక ప్రక్రియ అని ప్రతి కుటుంబం సహకారం ఎంతో అవసరం అని, ఎన్యుమరేటర్లు, సూపరైజర్లు సమన్వ యంతో పని చేస్తూ ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి




**కొమరోలు, సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 22**

సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ కొమరోలు మండలంలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు బుధవారం గోడపత్రిక ఆవిష్కరించి నిరసన వ్యక్తం వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనాలతో, వేదన అనుభవిస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల వ్యక్తులను ఆలకించాలని, హెచ్ఆర్ పాలసీ ,సమాన పనికి సమాన వేతనం చెల్లించాలంటూ మే 15వ తేదీన విజయవాడ ప్రకాశం బ్యారేజీ నుండి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇంటి వరకు కుటుంబాల సమేతంగా పాదయాత్ర చేయనున్నట్లుగా సమగ్ర శిక్షా ఉద్యోగులు తెలిపారు. సంవత్సరాల తరబడి చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల కష్టాలను ఇబ్బందులను పట్టించుకునే వారి కరువయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షా ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందులను గుర్తించి సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేసి తమ కుటుంబాలకు ఆదుకోవాలని వారు కోరారు. ఆ కార్యక్రమాన్ని మార్కాపురం జిల్లా డేటా ఎంట్రీ ఆపరేటర్ జిల్లా అధ్యక్షులు ఎం రవీంద్రారెడ్డి ,కొమరోలు మండల సిఆర్పిలు కే పుల్లయ్య ,మార్కాపురం జిల్లా సిఆర్పి యూనియన్ జాయింట్ సెక్రటరీ వి వీరనారాయణ, ఐఆర్టీలు శ్రీనివాసరెడ్డి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు సేవలు అందిస్తున్న ఉప ముఖ్యమంత్రి త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు.




**చింతలపూడి:( సిటిజన్ టైమ్స్ ): ఏప్రిల్:22**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కుదుటపడాలని కోరుతూ చింతలపూడి ఏఎంసి మార్కెట్ కమిటీ చైర్మన్ చీదరాల. దుర్గ పార్వతి మధుబాబు, జనసేన పార్టీ మండలం అధ్యక్షులు చీదరాల. మధుబాబు ఆధ్వర్యంలో చింతలపూడి లోని అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు సేవలందిస్తున్న పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకొని తిరిగి ప్రజాసేవలో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఆయనకు మంచి ఆరోగ్యం కలగాలని దేవుని ప్రార్థించారు.పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు.పవన్ కళ్యాణ్ ప్రజా సేవలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వీర మహిళలు, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొల్లప్రోలు పట్టణ జనసేన పార్టీ ఇంచార్జ్ మామిడాల సూరిబాబు ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు



**కాకినాడ జిల్లా పిఠాపురం ఏప్రిల్ 22**

సిటిజన్ టైమ్స్:-పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు పట్టణం బస్టాండ్ జనసేన పార్టీ జండా పోల్ వద్ద పిఠాపురం నియోజకవర్గ శాసన సభ్యులుడఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఆయన ఆశయాల మేరకు గొల్లప్రోలు పట్టణ జనసేన పార్టీ ఇంచార్జ్ మామిడాల సూరిబాబు ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రనీ జనసేన నాయకులు డిసిసి బ్యాంక్ చైర్మన్ మరియు కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు తుమ్మల రామస్వామి బాబు మరియు ఫైవ్ మాన్ కమిటీ సభ్యులు ఓదూరి కిషోర్ చేతుల మీదగా ఘనంగా చలివేంద్రం ప్రారంభించి ప్రయాణికులకు స్థానికులకు మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు జనసేన నాయకులు గొల్లప్రోలు మండలం జనసేన ఇంచార్జి జ్యోతుల శ్రీనివాస్, రాయవరం శ్రీను, బలిరెడ్డి గంగ బాబు,బసా చిట్టిబాబు,మొగలి వీరబాబు, గొల్లపల్లి చిన్న బాబి, వినుకొండ అమ్మాజీ,మేడిశెట్టి నాగమణి,తలారి శ్రీనివాస్, మొగలి రాజా,పేకెటీ సుబ్రహ్మణ్యం,దండు వీరబాబు, తలారి కామరాజు, అకిరెడ్డి శ్రీనివాసు, బుడంకాయల దొరబాబు అరిపిశీను, కర్రెడ్ల సత్తిబాబు,గారపాటి కనకారావు,గొల్లప్రోలు పట్టణ జనసైనికులు వీర మహిళలు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పవర్‌ఫుల్ గ్లామ్ అప్పీల్‌తో రీగల్ లెహంగా లుక్‌లో నుష్రత్ భరుచ్చా స్టన్స్

# రానా దగ్గుపాటి : టాలీవుడ్ హీరోలు టీచర్లు అయితే ఏ సబ్జెక్ట్ చెబుతారో తెలుసా?



టాలీవుడ్ భల్లాలదేవ రానా దగ్గుబాటి అంటే కేవలం నటన మాత్రమే కాదు, తనదైన చమత్కారంతోనూ అందరినీ ఆకట్టుకుంటారు. గతం లో ఒక మూవీ ఫంక్షన్‌లో యాంకర్ సుమ అడిగిన ప్రశ్నలకు రానా అదిరిపోయే సమాధానాలు ఇచ్చారు. మన టాలీవుడ్ స్టార్ హీరోలు ఒకవేళ టీచర్లు అయితే ఏ సబ్జెక్టులు బోధిస్తారనే అంశంపై రానా చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఆ సరదా ముచ్చట్లు ఏంటో ఒకసారి చూద్దాం..

**రాజమౌళి - ఆల్ ఇన్ వన్ టీచర్:**

దర్శకధీరుడు రాజమౌళి గురించి రానా చెబుతూ.. ఆయన అన్ని సబ్జెక్టులు నేర్పించగల సమర్థుడని పేర్కొన్నారు. స్కూల్ అయిపోయాక సాయంత్రం వేళ మనం వెళ్లే 'స్పెషల్ ట్యూషన్ టీచర్' లాగా రాజమౌళి గారు ఉంటారని చమత్కరించారు. అంటే ఏ సందేహం వచ్చినా, ఏ విషయంలోనైనా క్లారిటీ ఇవ్వడంలో రాజమౌళి తర్వాతే ఎవరైనా అని రానా ఉద్దేశ్యం. సినిమా అనే స్కూల్‌లో ఆయన ఒక హెడ్ మాస్టర్ లాంటి వారని రానా మాటలను బట్టి అర్థమవుతోంది.

**చరణ్, ప్రభాస్‌ల స్పెషల్ క్లాసులు:**

ఇక రామ్ చరణ్ గురించి మాట్లాడుతూ.. చరణ్‌కు గుర్రపు స్వారీ అంటే ఎంతో ఇష్టమని, అందుకే ఆయన అందరికీ 'హార్స్ రైడింగ్' నేర్పిస్తే బాగుంటుందని రానా చెప్పారు. అలాగే గ్లోబల్ స్టార్ ప్రభాస్ గురించి చెబుతూ.. ఆయన బిహేవియరల్ అండ్ కల్చరల్ క్లాసులు తీసుకోవాలని సూచించారు. అందరితో ఎంతో మర్యాదగా, ప్రేమిస్తూ, హ్యాపీగా ఎలా ఉండాలో ప్రభాస్ కంటే బాగా ఎవరూ నేర్పించలేరని రానా కొనియాడారు. డార్లింగ్ వ్యక్తిత్వం అలాంటిది మరి.

**అనుష్క మంచితనం.. ఎన్టీఆర్ తెలుగు:**


అనుష్క శెట్టి గురించి రానా చెబుతూ ఒక ఆసక్తికరమైన ఉదాహరణ ఇచ్చారు. జపాన్‌లోని స్కూల్స్‌లో పిల్లలకు మనుషులతో ఎలా మాట్లాడాలి, ఇల్లు ఎలా శుభ్రంగా ఉంచుకోవాలి వంటి లైఫ్ స్కిల్స్ నేర్పిస్తారని, అలాంటి 'మంచితనం' నేర్పించడానికి అనుష్క సరైన వ్యక్తి అని చెప్పారు. ఇక జూనియర్ ఎన్టీఆర్ విషయానికి వస్తే, ఆయన 100% పక్కా 'తెలుగు టీచర్' అని రానా తేల్చేశారు. తారక్ మాట్లాడే స్వచ్ఛమైన తెలుగును వింటే ఎవరైనా సరే ఆయనకు ఈ సబ్జెక్ట్ ఇచ్చేయాల్సిందే. ఒక చిన్న రాపిడ్ ఫైర్ రౌండ్‌లో రానా చెప్పిన ఈ విషయాలు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రతి హీరో వ్యక్తిత్వానికి, వారికున్న ఇష్టాలకు అనుగుణంగా రానా సబ్జెక్టులను ఎంచుకున్న తీరు చూసి ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. "రానా గారు పక్కాగా గెస్ చేశారు" అంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ వర్షం కురుస్తోంది. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా, తన తోటి నటీనటుల గురించి రానాకు ఉన్న అవగాహన చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఈ వీడియో మీరు కూడా చూశారా? ముగింపుగా చెప్పాలంటే.. మన స్టార్ హీరోలు ఒకవేళ నిజంగా టీచర్లు అయితే ఆ స్కూల్స్ అన్నీ హౌస్ ఫుల్ అవ్వడం ఖాయం!



హెబ్బా పటేల్ సొగసైన బ్లాక్ లేస్ లుక్‌లో మెరిసింది

# నా ప్లాన్ అదే.. సెంచరీ సీక్రెట్ చెప్పిన అభిషేక్ శర్మ


- ఢిల్లీ క్యాపిటల్స్‌పై 135 పరుగులతో అజేయంగా నిలిచిన అభిషేక్ శర్మ
- సన్‌రైజర్స్‌ను పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి చేర్చిన భారీ విజయం
- సరైన మ్యాచ్‌అప్‌ల కోసం ఓపికగా ఎదురుచూడటమే తన వ్యూహమన్న స్టార్ బ్యాటర్
- రెండో స్ట్రాటజిక్ టైమ్‌అవుట్ వరకు క్రీజులో ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు వెల్లడి
- పవర్‌ప్లేలో స్పిన్నర్లపై ఆధిపత్యం చెలాయించడమే తన ప్రణాళిక అని స్పష్టీకరణ



ఢిల్లీ క్యాపిటల్స్‌పై 135 పరుగులతో అజేయంగా నిలిచి సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) విజయంలో కీలక పాత్ర పోషించిన యువ ఓపెనర్ అభిషేక్ శర్మ, తన విధ్వంసకర ఇన్నింగ్స్ వెనుక ఉన్న ప్రణాళికను వెల్లడించాడు. ఇది కేవలం బాదుడు మాత్రమే కాదని... ఓపిక, గేమ్ అవగాహన, సరైన మ్యాచ్‌అప్‌లను లక్ష్యంగా చేసుకుని ఆడిన వ్యూహాత్మక ఇన్నింగ్స్ అని స్పష్టం చేశాడు. అభిషేక్ శర్మ అద్భుత శతకం సాయంతో తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ 2 వికెట్ల నష్టానికి 242 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం బౌలింగ్‌లోనూ అద్భుతంగా రాణించి, వరుసగా మూడో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. ఈ గెలుపుతో పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకింది. ఈ మ్యాచ్ అనంతరం అభిషేక్ శర్మ మాట్లాడుతూ... "ఈ ఇన్నింగ్స్ కోసం చాలా కాలంగా సన్నద్ధమవుతున్నాను. టాప్-3 బ్యాటర్లలో ఒకరు చివరి వరకు క్రీజులో ఉండాలనేది మా ప్రణాళిక. ముఖ్యంగా నేను రెండో స్ట్రాటజిక్ టైమ్‌అవుట్ వరకు ఆడాలని మా బ్యాటింగ్ కోచ్ ఫ్రాంకీతో చర్చించాను. చాలాకాలంగా అది సాధ్యం కాలేదు. కానీ, ఈసారి ఎలాగైనా సాధించాలని అనుకున్నా" అని వివరించాడు. గేమ్ ప్లాన్‌ను మరింత వివరిస్తూ... "పిచ్‌పై ప్రతీ బంతిని బలంగా బాదడం కష్టమని నాకు అర్థమైంది. అందుకే సరైన మ్యాచ్‌అప్‌ల కోసం ఓపికగా ఎదురుచూశాను. మొదటి స్ట్రాటజిక్ టైమ్‌అవుట్ సమయంలో కోచ్ వచ్చినప్పుడు కూడా ఇదే ప్రణాళికను కొనసాగించాలని నిర్ణయించుకున్నాం. నా వ్యూహం ఫలించింది" అని తెలిపాడు. ముఖ్యంగా పవర్‌ప్లేలో స్పిన్నర్లను ఎదుర్కోవడంపై తన వ్యూహాన్ని స్పష్టం చేశాడు. "పవర్‌ప్లేలో స్పిన్నర్లు బౌలింగ్‌కు వస్తే, వారిపై ఆధిపత్యం చెలాయించి ఒత్తిడి పెంచడమే నా ప్లాన్. అది బంతి స్పిన్ అయినా, ఆగినా నా ప్రణాళిక మారదు" అని అన్నాడు. భాగస్వామ్యాల గురించి మాట్లాడుతూ... "నాతో పాటు ఎవరు బ్యాటింగ్ చేస్తున్నా, ఓవర్ తొలి రెండు, మూడు బంతుల్లో బౌండరీ వస్తే ఆ ఓవర్‌ను భారీగా మలచడానికి ప్రయత్నిస్తాం. ఇది ప్రత్యర్థి బౌలర్‌పై ఒత్తిడిని పెంచుతుంది" అని తన ఆలోచనా విధానాన్ని పంచుకున్నాడు.

# పూర్తి ఫిట్‌నెస్‌తో ధోనీ.. ముంబైతో మ్యాచ్‌లో బరిలోకి?

- పిక్క కండరాల గాయం నుంచి పూర్తిగా కోలుకున్న ఎంఎస్ ధోనీ
- ప్రాక్టీస్ సెషన్‌లో బ్యాటింగ్‌తో పాటు వికెట్ కీపింగ్ చేసిన ఎంఎస్‌డీ
- ధోనీ కీపింగ్ చేయడం శుభ సంకేతం అన్న ముంబై మాజీ ప్లేయర్ ఆదిత్య తారే
- ముంబైతో మ్యాచ్‌లో తిరిగి బరిలోకి దిగే అవకాశం
- ధోనీ రాకతో సీఎస్‌కే శిబిరంలో కొత్త ఉత్సాహం



చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) అభిమానులకు ఇది శుభసంకేతమే. పిక్క కండరాల గాయంతో గత ఆరు మ్యాచ్‌లకు దూరమైన సీఎస్‌కే వెటరన్ ఆటగాడు, మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ తిరిగి మైదానంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్నట్టు కనిపిస్తోంది. గురువారం ముంబై ఇండియన్స్‌తో జరగనున్న కీలక మ్యాచ్‌కు ముందు, ధోనీ పూర్తిస్థాయి ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనడం జట్టులో కొత్త ఉత్సాహాన్ని నింపింది. గాయం తర్వాత తొలిసారిగా ధోనీ నెట్స్‌లో దాదాపు గంట పాటు తీవ్రంగా శ్రమించాడు. ఈ సెషన్‌లో బ్యాటింగ్‌తో పాటు వికెట్ కీపింగ్ డ్రిల్స్‌లో కూడా పాల్గొనడం విశేషం. పేసర్లు మ్యాట్ హెన్రీ, జామీ ఓవర్టన్ బౌలింగ్‌ను ఎదుర్కొన్న ధోనీ, ఎలాంటి అసౌకర్యం లేకుండా స్వేచ్ఛగా కదులుతూ కనిపించాడు. సాధారణంగా ప్రాక్టీస్‌లో వికెట్ కీపింగ్ చేయని ధోనీ, ఈసారి హెల్మెట్, ప్యాడ్స్, గ్లౌవ్స్ ధరించి కీపింగ్ చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ ప్రాక్టీస్ సెషన్‌ను దగ్గర నుంచి గమనించిన ముంబై ఇండియన్స్ మాజీ బ్యాటర్ ఆదిత్య తారే, ధోనీ ఫిట్‌నెస్‌పై కీలక వ్యాఖ్యలు చేశాడు. జియోస్టార్‌తో మాట్లాడుతూ.. "ప్రాక్టీస్‌లో మహీ భాయ్ వికెట్ కీపింగ్ చేయడం చూసి నేను ఆశ్చర్యపోయాను. నెట్స్‌లో అతను కీపింగ్ గ్లోవ్స్ ధరించడం నేను ముందెన్నడూ చూడలేదు. సాధారణంగా అతను బ్యాటింగ్ లేదా బౌలింగ్ మాత్రమే చేస్తాడు. గాయం తర్వాత తన మ్యాచ్ ఫిట్‌నెస్‌ను పరీక్షించుకునేందుకే బహుశా అతను కీపింగ్ చేసి ఉండొచ్చు" అని అభిప్రాయపడ్డాడు. "ఇంతకుముందు అతను బ్యాటింగ్ ప్రాక్టీస్ చేయడం చూశాం. కానీ, ఈ ఏడాది కీపింగ్ చేయడం ఇదే తొలిసారి. ఇది మంచి సంకేతం. సీఎస్‌కే త్వరలోనే అతడిని తిరిగి మైదానంలోకి తీసుకురావచ్చు. ఒకవేళ ముంబై ఇండియన్స్‌తో జరిగే మ్యాచ్‌లో అతను పునరాగమనం చేస్తే, అది నిజంగా చాలా ప్రత్యేకంగా ఉంటుంది" అని తారే పేర్కొన్నాడు. ధోనీ పూర్తి ఫిట్‌నెస్‌తో ప్రాక్టీస్‌లో పాల్గొనడంతో ముంబైతో జరగనున్న హై-ప్రొఫైల్ మ్యాచ్‌కు అతను అందుబాటులో ఉంటాడని సీఎస్‌కే యాజమాన్యం ఆశిస్తోంది. ధోనీ అనుభవం, నాయకత్వ పటిమ జట్టుకు అదనపు బలంగా మారుతుందనడంలో సందేహం లేదు.

# హార్దిక్ పాండ్యాతో గొడవలపై మౌనం వీడిన కృనాల్ పాండ్యా.. ఏం చెప్పారంటే?



టీమిండియా క్రికెట్‌లో పాండ్యా సోదరుల గురించి స్పెషల్ గా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఎందుకంటే, గతంలో ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ జట్టులో కలిసి ఆడారు. ఇప్పుడు కృనాల్ ఆర్సీబీ తరపున ఆడుతుండగా, హార్దిక్ ముంబై జట్టు సారథిగా కొనసాగుతున్నాడు. వారిద్దరూ వేర్వేరు జట్లలో ఉన్నప్పటికీ, వారి బంధం అలాగే కొనసాగింది. కానీ గత కాలంగా వీళ్లిద్దరి మధ్య మనస్పర్థలు వచ్చినట్లు తెలుస్తుంది. ఈ విషయంపై తాజాగా కృనాల్ మౌనం వీడాడు. హార్దిక్ పాండ్యా గతంలో నటాషాను పెళ్లి చేసుకుని విడాకులు తీసుకున్నాడు. ఇప్పుడు హార్దిక్ మహికా శర్మతో ప్రేమలో ఉన్నాడు. మహికాతో డేటింగ్ స్టార్ట్ చేసిన తర్వాత హార్దిక్ ప్రవర్తన పూర్తిగా మారిందని వార్తలు వస్తున్నాయి. హార్దిక్ -- కృనాల్ విడిపోవడానికి మహికానే కారణమని కూడా ప్రచారం జరుగుతుంది. గతంలో ముంబై వర్సెస్ ఆర్‌సీబీ మ్యాచ్‌లో హార్దిక్ వికెట్ పడినప్పుడు కృనాల్ చేసిన సంబరాలు ఒక్కసారిగా సోషల్ మీడియాలో వైరల్ ఆ మారింది. దీంతో అభిమానుల్లో అనుమానాలు మరింత పెరిగాయి.

ఇక కృనాల్ పాండ్యా ఇప్పుడు ఆర్‌సీబీకి సపోర్టుగా నాగ్స్‌తో చేసిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'గత సంవత్సరం మీరు నన్ను ఇంటర్వ్యూ చేయలేదు,' అని నాగ్స్ అన్నాడు. దీనికి కృనాల్, 'నేను ఆర్సీబీ కుటుంబంతో ఉన్నాను,' అని రిప్లై ఇచ్చాడు. 'నేను కూడా ఆర్‌సీబీ కుటుంబంలో ఒక సభ్యుడినే.. మీరు ఆర్‌సీబీ ఫ్యామిలీతో ఉన్నందున, ఆర్‌సీబీ కుటుంబంలోని మరో సభ్యుడిని కలవలేకపోయారు, కదా?' అని నాగ్స్ మళ్ళీ అడిగాడు. "మీ కుటుంబంలో చాలా మంది ఉన్నారు.. కొన్నిసార్లు కొందరిని మిస్ అవుతుంటామని కృనాల్ అన్నాడు. "మీ తమ్ముడి లాగానా?" అని నాగ్స్ అడగ్గా, కృనాల్ ఒక్కసారిగా నవ్వేశాడు. "ఏమైనా గొడవ జరుగుతోందా? దయచేసి చెప్పండి.. మీ ఇద్దరి మధ్య అంతా ఒకేనా అని అడిగిన ప్రశ్నకు "అంతా బాగానే ఉంది" అంటూ కృనాల్ ఆన్సర్ ఇచ్చాడు. దీంతో హార్దిక్-- కృనాల్ మధ్య విభేదాలు ఉన్నప్పటికీ బయటకి అలా చెబుతున్నాడని నెట్టింట యూజర్స్ కామెంట్స్ చేస్తున్నారు.

Printed, published,and owned by kancherla Sandeep kumar. Published at Door. No. 19-57, Deendayalpuram, mudasarlova, Visakhapatanam, Andrapradesh 530040.
Printed at Sri Sai Ganga printer's and publications flat no. 504,Bharat towers, 5th lane, Dwarakanagar, Visakhapatanam,Andrapradesh 530016.
Editor. Kancherla Sandeep Kumar. RNI No. APTEL /2009/28868.PHONE No. 9966447776